# వైఎస్ఆర్-అన్నమయ్య

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

శనివారం 17 ఆగష్టు 2024


## ఉత్తమ ప్రతిభ కనపరిచిన విద్యార్థి సంజీవని చేయూత

**పోరుమామిళ్లరూరల్, ఆగస్టు 16(ప్రభాతవార్త):**



పోరుమామిళ్లలోని అక్కలరెడ్డి పల్లె పంచాయతీ వెంకటాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 10వ తరగతిలో ఉత్తమ ప్రతిభకనపరిచి మంచి మార్కులు సాధించిన నిరుపేద విద్యార్థికి సంజీవని ఫీచర్ హెల్ప్ చారిటబుల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రూ.5,116లు అందించారు., పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాల అంకిరెడ్డి చైర్మన్ గురమూర్తి ఆధ్వర్యంలో ఫౌండేషన్ చైర్మన్ ఓబుళాపురం ఈ నగదును అందించి విద్యార్థిని బాగా చదవాలని ప్రోత్సహించారు. అలాగే ముమ్ముందు రోజులలో ఏవైనా అవసరమైనా తాను సాయం చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థు పాల్గొనగా వారికి ప్రోత్సాహక బహుమతులు అందించారు.

## ఉత్తమ ఏఎన్ఎం అరుణకుమారికి అరుదైన గౌరవం

- కోవిడ్‌లో విశేష సేవలు అందించినందుకు గవర్నర్ నివాసంలో ఆతిథ్యం

**గాలివీడు, ఆగస్టు 16(ప్రభాతవార్త):**



రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఏఎన్ఎంగా అవార్డు అందుకున్న పి.అరుణకుమారికి అరుదైన గౌరవం దక్కింది. అన్నమయ్య జిల్లా గాలివీడు మండలంలోని నూలివీడు పీహెచ్‌సీ పరిధిలో ఏఎన్ఎం విధులు నిర్వహిస్తున్న అరుణకుమారి కోవిడ్ సమయంలో అందించిన విశేష సేవలను గుర్తించి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా రాజ్‌భవన్‌లో గవర్నర్ అబ్దుల్‌నజీర్ ఏర్పాటు చేసిన విందులో ఆమె పాల్గొన్నారు. రాజ్‌భవన్ అధికారుల ప్రత్యేక ఆహ్వానం మేరకు విశిష్ట అతిథులు సీఎం చంద్రబాబు, ఉపముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ , విద్యాశాఖ మంత్రి నారా లోకేష్‌తో కలిసి ఆమె పాల్గొనడం విశేషం. ఇంతటి అరుదైన గౌరవం దక్కడం పట్ల తోటి ఉద్యోగులు, మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు క్యాంపు కార్యాలయం ప్రారంభం

రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి

**కడప, ఆగస్టు 16, ప్రభాతవార్త**

కడప జిల్లా ప్రజలకు అందుబాటులో ఉండేందుకు క్యాంపు కార్యాలయం ప్రారంభిస్తున్నట్లు రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖా మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మధ్యాహ్నాం ఆర్టీసి రీజనల్ మేనేజర్ కార్యాలయం వెనుకవైపున ఉన్న భవంతిఓ మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి క్యాంపు కార్యాలయాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బస్సుల ఫిట్‌మెంట్ ప్రొసీజర్ ప్రకారం కాలంచెల్లిన బస్సుల సర్వీసులను నిలిపివేసి, ఆ స్థానంలో కొత్త బస్సులను ఏర్పాటు చేస్తామన్నారు. రాబోయే కాలంలో ఏపిఎస్‌ఆర్టీసిని ప్రక్షాళన చేసి ప్రయాణికులకు నాణ్యమైన సేవల అందించే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర రవాణా వ్యవస్థ ద్వారా మరిన్ని ఆర్టీసి బస్సులను కొనుగోలు చేసి ప్రయాణికులకు ఇబ్బంది లేకుండా చూస్తామన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయాన్ని అతి త్వరలో అందుబటులోకి తీసుకురావడం జరుగుతుందన్నారు. ఈ నెల 21వ తేదిన జరుగు సిఎం రివ్యూ మీటింగ్‌లో రవాణా శాఖకు సంబంధించి పలు కీలక నిర్ణయాలు తీసుకుంటామన్నారు. అంతకుముందు క్యాంపు కార్యాలయంలో వేద పండితులు పూజ నిర్వహించారు. అనంతరం పూజారులు మంత్రికి ఆశీర్వచనాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసి ఆర్ఎం గోపాల్‌రెడ్డి, ఆర్టీసి సిబ్బంది, ఇతర అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## భూ ఆక్రమణలపై స్పందించిన అధికారులు

**బద్వేలు, ఆగస్టు 16(ప్రభాతవార్త):**

వార్తకు స్పందన

పట్టణంలో నానాటికి పెరిగిపోతున్న భూ కబ్జాలపై గురువారం వార్త దినపత్రికలో' భూ ఆక్రమణలో వీఆర్వోల పాత్రమై అనుమానాలు?' అన్న శీర్షికన కథనం ప్రచురితమైన విషయం పాఠకులకు విధితమే. ఈ మేరకు స్పందించిన రెవెన్యూ సిబ్బంది పెద్ద గోపవరం మండలంలోని రెవెన్యూ గ్రామ పొలంలోని సర్వేనెంబరు 290లో హెచ్చరిక బోర్డును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కబ్జాలపై స్పందించిన రెవెన్యూ సిబ్బందిపై అలాగే అధికారులలో చలనం వచ్చేలా కథనాలు వ్రాసిన వార్త దినపత్రికను పాఠకులు అభినందించారు.



హెచ్చరిక బోర్డు ఏర్పాటు చేసిన రెవెన్యూ సిబ్బంది

## వెల్లాలలో వైభవంగా సామూహిక వరలక్ష్మీవ్రతం





**రాజుపాళెం, ఆగష్టు16, ప్రభాతవార్త.**

మండల పరిధిలోని వెల్లాల పుణ్యక్షేత్రంలో శుక్రవారం సామూహిక వరలక్ష్మీవ్రతం వేదపండితులు వైభవంగా నిర్వహించారు. ఈ వ్రతంనకు మహిళలు పెద్దసంఖ్యలో హాజరైనారు, వరలక్ష్మీవ్రతంను మహిళలు భక్తిశ్రద్ధలతో ఎంతో పవిత్రంగా నిర్వహించటం ఆనవాయితీ కానీ శ్రీసంజీవరాయస్వామి సన్నిధిలో వెల్లాల పుణ్యక్షేత్రంలో పెద్దసంఖ్యలో మహిళాభక్తులు సమూహికంగా నిర్వహించటం ఎంతో పవిత్రంగా భావించి విశేషంగా హాజరైనారు. పండితులు వ్రతం నిర్వహించటంతోపాటు వ్రతమహత్యంను వివరించారు. వ్రతంనకు హాజరైన మహిళలందరికి తీర్థప్రసాదాలు, వాయనం, గాజులు, నూతన వస్త్రం, కంకణాలు మరియు పసుపు కుంకుమ, పూలు, పండ్లు అందిచారు. ఈ కార్యక్రమంలో జియల్ నారాయణరెడ్డి, రామసుబ్బారెడ్డి, రాంభూపాల్‌రెడ్డి, ఇఓ నరసయ్య, రామ్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అమ్మవారిశాలలో వైభవంగా వరలక్ష్మి వ్రతం





**బద్వేలు అర్బన్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):**

పట్టణంలోని అమ్మవారిశాల వీధిలో వెలసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారిశాలలో శ్రావణ మాసం పురస్కరించుకుని శుక్రవారం ఆర్యవైశ్య వర్తక సంఘం అధ్యక్షులు కేవి.సుబ్బారావు, సెక్రటరీ కొలిశెట్టి నాగరాజ మరియు కమిటి సభ్యుల ఆధ్వర్యంలో వాసవిమాత అమ్మవారికి ఆలయ పూజారి సుబ్రమణ్యం ఆధ్వర్యంలో అభిషేకం, కుంకుమార్చనతో పాటు పలు రకాల విశేష పూజలను వైభవంగా నిర్వహించారు. అలాగే అమ్మవారి వెండి రథానికి సహకరించిన శాశ్వత ఉభయదారులతో వరలక్ష్మి వ్రతం కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. శ్రావణమాసం సందర్భంగా శుక్రవారం ఉదయం నుండే పలువురు భక్తులు వాసవిమాత అమ్మవారిని భక్తి,శ్రద్ధలతో దర్శించుకుని తమ భక్తిని చాటుకున్నారు. అలాగే పట్టణంలో పలు ఆలయాలలో అమ్మవార్లకు ప్రత్యేక అలంకారాలు చేపట్టారు. పలువురు మహిళలు ఒకరికొకరు శ్రావణమాసం చందన తాంబూల ప్రసాదాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

## మంచాలమ్మ తల్లిని దర్శించుకున్న మంత్రి



**సంబేపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

రాష్ట్ర రవాణా, యువజన క్రీడాశాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి శుక్రవారం మండలంలోని నారాయణరెడ్డి పల్లెలోని మంచాలమ్మ తల్లిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు ఘనంగా ఆత్మీయ స్వాగతం పలికారు. మంత్రి భక్తిశ్రద్ధలతో ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించగా ఆలయ అర్చకులు వేదాశీర్వచనం చేసి మంత్రికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ఆంజనేయులు, సహదేవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తన గెలుపు కోసం కృషి చేసిన అభిమానులకు పార్టీలో ప్రత్యేక గుర్తింపు

**సంబేపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



తన గెలుపు కోసం కృషి చేసిన కార్యకర్తలకు పార్టీలో ప్రత్యేక గుర్తింపు ఉంటుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం గుట్టపల్లిలో తన అబిమాని కోట చంద్రబాబునాయుడు ఆంజనేయస్వామికి తలనీలాలు సమర్పించే కార్యక్రమానికి హాజరై ఆయనను అభినందించారు. గుట్టపల్లెకు చెందిన కోట చంద్రబాబునాయుడు తాను ఎమ్మెల్యేగా గెలిస్తే ఆంజనేయస్వామికి తలనీలాలు సమర్పిస్తానని మొక్కుకొని శుక్రవారం ఆ మొక్కు చెల్లించడం గర్వంగా ఉందన్నారు. ఆలయ వేద పండితులు మంగళ వాయిద్యాల నడుమ మంత్రికి పూర్ణకుంభ స్వాగతం పలికి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ ప్రభాకర్ నాయుడు, వేణుగోపాల్ నాయుడు, శేఖర్ నాయుడు, రెడ్డయ్య నాయుడు, మాధవయ్య నాయుడు, రాహుల్ నాయుడు, లక్ష్మయ్య నాయుడు, పుల్లయ్య నాయుడు, పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆన్‌లైన్ డేటాను వేగవంతం చేయండి : జాయింట్ కలెక్టర్




**వీరబల్లి,ఆగష్టు16,ప్రభాతవవార్త :**

సహకార సంఘం కార్యాలయంలో మ్యానువల్ డేటాను మార్చడానికి వేగవంతం చేయాలని అన్నమయ్య జిల్లా జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్ తెలిపారు. శుక్రవారం ఆయన వీరబల్లి మండల కేంద్రంలో ఉన్న సహకార సంఘం కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. జరుగుతున్న డేటా ఎంట్రీని పరిశీలించారు. డేటా ఎంట్రీపై పలు సలహాలు సూచనలు ఇచ్చారు. స్వయంగా ఆయనే డేటాను చేసి సూపించడం జరిగింది. డెటా ఎంట్రీలో ఎలాంటి తప్పులు లేకుండా చేయాలన్నారు. ముఖ్యంగా సభ్యుల యొక్క వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి ఎంట్రీ చేయాలన్నారు. అనంతరం సంబంధించిన రికార్డులను పరిశీలించారు. రైతులు తీసుకున్న రుణాలను రైతుల నుండి సక్రమంగా వసూలు చేయాలన్నారు. ఈ కార్యక్రమమంలో తాహశీల్థార్ శ్రావణి, ఇన్‌చార్జి ఎంపీడీఓ రామచంద్రా రెడ్డి, సహకార బ్యాంక్ చీప్ మేనేజర్ ముంతాజ్ బేగం, సహకార అధికారి హబీబుల్లా తదితరులు పాల్గొన్నారు.

## ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించిన రికార్డుల పరిశీలన

**వీరబల్లి, ఆగష్టు16, ప్రభాతవవార్త :**



మండలంలోని ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించిన రికార్డులను శుక్రవారం రాజంపేట సబ్ కలెక్టర్ వైఖోమ్ నైదియా దేవి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె ఫ్రీ హోల్డ్ కు సంబంధించిన భూముల వివరాలను తాహశీల్దార్ శ్రావణి ద్వారా అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఫ్రీ హోల్డ్ కు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించాలన్నారు. సర్వే చేసేటప్పుడు రైతుల భూముల దగ్గరకు వెళ్లి పరిశీలించాలన్నారు. వీలైతే చుట్టుప్రక్కల రైతుల ద్వారా వివరాలు అడిగి తెలుసుకోవాలన్నారు. అర్హత గల నిజమైన రైతులను గుర్తించాలన్నారు. అనంతరం అసైన్డ్ భూముల వివరాలను సంబంధించిన రికార్డులను పరిశీలించారు. అనంతరం తాహశీల్దార్‌కు, సిబ్బందికి పలు సలహాలు, సూచనలు ఇచ్చి ఫ్రీ హోల్డ్ భూములకు సంబంధించిన విషయాల్లో జాగ్రత్తలు పాటించాలని ఆదేశించారు.

## అన్నక్యాంటీన్లను ప్రారంభించిన ఎమ్మెల్యే, శ్రీరామ్ చినబాబు



**మదనపల్లె, ఆగస్టు 16 ప్రభాతవార్త :**

మదనపల్లె పట్టణంలోని అన్నక్యాంటీన్లను ఎమ్మెల్యే షాజహాన్‌భాషా, టిడిపి అధ్యక్షులు జగన్‌మోహన్ రాజ, తెలుగయువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్‌చినబాబులు శుక్రవారం ప్రారంభించారు. పట్టణంలోని నీరుగట్టువారిపల్లి టమోటా మార్కెట్, వారపుసంతలో ఏర్పాటు చేసిన అన్నకాంటీన్లను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదలకు అకలితీర్చే మంచి కార్యక్రమంను తమ చేతుల మీదుగా ప్రారంభించట సంతోషంగా వుందన్నారు. పేద, బడుగు, బలహీన వర్గాల కడుపునిపటం కోసం పార్టీ అధినేత చంద్రబాబు ఎన్నికల మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు ఈరోజు అన్నాక్యాంటీన్లు పున:ప్రారంభించట జరిగిందన్నారు. కేవలం రూ.5లకే టిఫన్, అలాగే మధ్యాహ్నాం, రాత్రి భోజనం రూ.5లకే పెట్టడం జరిగిందన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవర్చటం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో దోరస్వామినాయుడు, షంషీర్, బాబా, టిడిపి, జనసేన, బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## కనకదుర్గమ్మ ఆలయంలో విశేష పూజలు

**బద్వేలు అర్బన్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):**

పట్టణంలోని పోలీసుస్టేషన్ ఆవరణలో వెలసిన శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయంలో శ్రావణమాసం పురస్కరించుకుని శుక్రవారం తెల్లవారుజామునుంచే ఆలయ పూజారి ప్రదీప్‌కుమార్ శర్మ ఆధ్వర్యంలో వివిధ రకాల ప్రత్యేక అబిషేకాలు కుంకుమార్చ, ప్రత్యే పూజలు, శ్రావణమాస పూజలు ఘనంగా నిర్వహించారు. అలాగే శ్రీ వరలక్ష్మి వ్రతం కార్యక్రమాన్ని కన్నుల పండవగా నిర్వహించి అమ్మవారికి వివిద రకాల పూలతో చేపట్టిన అలంకారం పలువురు భక్తులను ఆకట్టుకుంది. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటి సభ్యులు సబ్ జైలు సూపరింటెండెంట్ శ్రీహరి, వ్యవసాయ మార్కెట్‌యార్డు డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, ఊరిబిండి అశోక్‌కుమార్‌రెడ్డి, మనోహర్‌రెడ్డి, బిజివేముల రవికుమార్‌రెడ్డి, దర్శి సుబ్బరాజ, వడ్లపూటి నాగభూషణంతోపాటు పలువురు కమిటీ సభ్యులు భక్తులకు ప్రత్యేక తీర్థ ప్రసాదాలు అందజేశారు. వరలక్ష్మి వ్రతం కార్యక్రమంలో విశేష సంఖ్యలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.



## రైతులు తప్పనిసరిగా పంట నమోదు చేసుకోవాలి

**దువ్వూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

మండల పరిధిలోని 15గ్రామ సచివాలయాల పరిధిలో రైతులు తాము సాగు చేసిన పంటలను తప్పనిసరిగా ఈ క్రాపింగ్ ద్వారా పంట నమోదు చేసుకోవాలని ఏడీఏ కృష్ణ మూర్తి అన్నారు. శుక్రవారం దువ్వూరులోని రైతు సేవాకేంద్రం-2 పరిధిలో రైతులు సాగు చేసిన పసుపు, మినుము, వరి నారుమళ్ల పంటను పరిశీలించారు. ఈ సంధర్భంగా రైతులకు పలు సూచనలు చేశారు. పంటల పరిశీలనలో ఏఓ అమర్‌నాథ్ రెడ్డితో పాటు వ్యవసాయ సహాయకులు కూడ పాల్గొన్నారు. అనంతరం మండలంలో జరుగుతున్న ఈ పంట నమోదు ప్రక్రియ, ఎరువుల సరఫరా, ఖరీప్ సీజన్ లక్ష్యాలు కేసీ కెనాల్ కింద వరి సాగు తదితర వాటిపై సమీక్ష నిర్వహించారు. రైతులకు ఎటువంటి ఎరువుల కొరత రాకుండా చూడాలన్నారు. అందుకు ప్రతి సేవాకేంద్రంలో ఇప్పటికే యూరియాను అందుబాటులో ఉంచామని అన్నారు. రైతులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఓ అమర్‌నాథ్ రెడ్డి, వ్యవసాయ సహాయకులు పాల్గొన్నారు.



# వడ్డెరలకు న్యాయం చేస్తాం




**గాలివీడు, ఆగస్టు 16(ప్రభాతవార్త):**
నియోజకవర్గ కేంద్రమైన రాయచోటిలో వడ్డెర విద్యావంతుల చైతన్య సదస్సుకు మండల వడ్డెర సంఘం నాయకులు తరలివెళ్లారు. రాయచోటి నియోజకవర్గంలో మొట్టమొదటిగా మంత్రి పొందిన రాంప్రసాద్‌రెడ్డి అభినందనసభతో పాటు వడ్డెర్ల హక్కుల సాధనపై జరిగిన సమావేశానికి వందలాది మంది వడ్డెర్లు హాజరై మంత్రిని అభినందించారు. రానున్న రోజుల్లో రాష్ట్ర స్థాయిలో వడ్డెరుల ప్రధాన సమస్యలపై చట్టసభల్లో చర్చించి వడ్డెరులకు న్యాయం చేస్తానని క్యాబినెట్ మంత్రి రాంప్రసాద్‌రెడ్డి హామీ ఇచ్చినట్లు వడ్డెరులు తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డెర సంఘం నాయకులు నాగేశ్వరరావు, బండల శ్రీనివాస్‌లు, రవి, రాఘవరెడ్డి, శేషాచలం, శివశంకర్, బాలాజీ, వీరాంజనేయులు, పద్మనాభయ్య, ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం పూజలు



**లక్కిరెడ్డిపల్లె, ఆగష్టు 16, ప్రభాతవార్త:**
లక్కిరెడ్డిపల్లె మండల వ్యాప్తంగా శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వేడుకలు సాంప్రదాయ రీతిలో ఘనంగా నిర్వహించారు. మహిళలు అమ్మవారి ఆలయాలకు చేరుకుఒని వరలక్ష్మీ వ్రతాన్ని భక్తిశ్రద్దలతో నిర్వహించారు. వారి వారి స్వగృహాల్లో అమ్మవారి ప్రతిమలను ఏర్పాటు చేసుకొని పూజా కార్యక్రమాలు నిర్వహించారు.

## బాలికల చట్టాలపై అవగాహన



**రైల్వేకోడూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త:**
రైల్వే కోడూరు మండలంలోని ఎస్టీ మినీ గురుకులం పాఠశాల నందు పాలల సంరక్షణ అధికారి రామ లక్ష్మి బాలికల చట్టాలపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాలికల సంరక్షణ గురించి మరియు భేటి బచావో భేటి పడావో మిషన్ శక్తి కార్యక్రమాలపై అవగాహన కల్పించడం మరియు కిషోర్ బాలికల ప్రతి బాలిక అవగాహన కలిగి ఉండాలని సూచించారు బాలికల పై జరుగుతున్న అత్యాచారాలను ప్రభుత్వం కల్పించిన చట్టాలను ఉపయోగించుకుని 1098 మరియు 112 టోల్ ఫ్రీ నెంబర్‌కు తెలియజేసి రక్షణ కూడా పొందవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జ్ ప్రిన్సిపాల్ శిరీష, మహిళా పోలీస్ కృష్ణవేణి, ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైల్వేకోడూరు రూరల్ సీఐగా వెంకటేశ్వర్లు



**రైల్వేకోడూరు, ఆగష్టు 16, ప్రభాతవార్త:**
రైల్వేకోడూరు నియోజకవర్గ ఓబులవారిపల్లె, చిట్వేలి మండలాలకు చెందిన శుక్రవారం పి వెంకటేశ్వర్లు బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెండు మండలాల్లో అసాంఘిక కార్యక్రమాల పై ఉక్కు పాదము మోపుతామని ఆయన అన్నారు. ముఖ్యంగా గంజాయి పేకాట తదితర జ్యూధ క్రీడలు మానుకోవాలని అన్నారు. ఇక్కడ పనిచేస్తున్న సిఐ సురేంద్ర నాథ్ రెడ్డి వి ఆర్ కు బదిలీ అయినట్లు తెలిసింది.

## భార్య కనిపించలేదంటూ భర్త ఫిర్యాదు



**రామాపురం, ఆగష్టు 16, ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన పాత రామాపురానికి చెందిన కొరివి జయశ్రీ(20) కనిపించలేదని ఆమె భర్త కొరివి గంగాధర్ గురువారం పొద్దుపోయాక ఫిర్యాదు చేసినట్లు ఎస్సై పి.వెంకట సుధాకర్‌రెడ్డి తెలిపారు. పోలీసుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. పాత రామాపురానికి చెందిన కొరివి జయశ్రీకి చిన్నకుఆమర్తె ఉంది. ఈమె బుధవారం ఉదయం బంగారు కొనుగోలు చేయడానికి ఉదయమే ఇంటి వద్ద నుంచి రాయచోటికి వెళ్లిందని సాయంత్రానికి ఇంటి రాకపోవడంతో బంధువులకు ఫోన్ చేయగా తన భార్య ఎక్కడ ఉన్నది సమాచారం తెలియకపోవడంతో గురువారం రాత్రి రామాపురం పీఎస్‌లో ఫిర్యాదు చేసినట్లు ఎస్సై తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## ఘనంగా గ్రామాల్లో వరలక్ష్మీ దేవి వ్రతం



**రామాపురం, ఆగష్టు 16, ప్రభాతవార్త:**
పవిత్ర శ్రావణ మాసంలో పౌర్ణమి ముందు వచ్చే శుక్రవారం హిందు మహిళలు వరలక్ష్మీదేవి వ్రతాన్ని ఆలయాల్లోనూ, ఇళ్లలో ఎంతో భక్తిశ్రద్ధలతో ఘనంగా వరలక్ష్మీదేవి వ్రతం చేశారు. ఈ మాసంలో నాలుగు శుక్రవారం కూడా ఈ వరలక్ష్మీ వ్రతం ఆచరిస్తారు. కానీ 2వ శుక్రవారం చాలా విశిష్టంగా ఈ వ్రతాన్ని చేశారు. ఇళ్లలో రంగవల్లులు వేసి అమ్మవారికి పట్టు వస్త్రాలు నగలతో అలంకరించి పూజలు చేశారు. అలాగే అమ్మవారి ఆలయంలో కూడా విశేషంగా పట్టు వస్త్రాలతో అమ్మవారిని అలంకరించి కుంకుమార్చన పూజలు లలిత సహస్ర నామం అర్చనలు చేశారు.

## ఘనంగా వరలక్ష్మీ వ్రతం వేడుకలు

**వీరబల్లి, ఆగష్టు16, ప్రభాతవవార్త :**



మండలంలోని ప్రజలు, భక్తులు శుక్రవారం వరలక్ష్మీ వ్రతం వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా శుక్రవారం మహిళలు తమ గృహాలను శుభ్రం చేసుకుని వరలక్ష్మీ వ్రతాన్ని పాటించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న హరిహరాదుల దేవస్థానంలో వెలసిన పుట్టకు పాలు పోసి ప్రత్యేక పూజలు చేసి మ్రొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ పూజా కార్యక్రమాలు ఉదయం నుండి సాయంకాలం వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమమంలో అర్చకులు రాము స్వామి, ఆలయ కమిటీ సభ్యులు ఊటుకూరు శ్రీనివాసులు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## గత 2 నెలలుగా పని చేయని ఎస్‌బీఐ ఏటీయం

**- ఇక్కట్లలో ఖాతాదారులు - పట్టించుకోని అధికారులు**

**పెనగలూరు, ఆగష్టు16, ప్రభాతవవార్త :**




మండలంలోని కొత్తపల్లిలో ఉన్న స్టేట్ బ్యాంక్ ఏటీయం గత రెండు నెలలుగా పని చేయకపోవడంతో పరిసర ప్రాంత ప్రజలు, ఖాతాదారులు ఇక్కట్లు పడుతున్నారు. మండలం చుట్టుప్రక్కల పరిసర గ్రామాలకు ఉన్న ఏకైక ఏటీయం కావడంతో ఖాతాదారులు అత్యవసరంగా డబ్బులు తీసుకోవాలంటే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మండలంలో మరి ఏ ఏటీయం లేకపోవడంతో ప్రజలు డబ్బులకు వేరే ప్రాంతాలకు వెళ్లాల్సి వస్తుంది దాంతో జోబుకు చిల్లు పడుతుందని ప్రజలు ఆవేధన వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయమై బ్యాంక్ మేనేజరును అడుగగా కొన్ని సాంకేతిక కారణాల వల్ల ఏటీయం పని చేయలేదని తెబుతున్నారు. ఇకనైనా పై అధికారులు స్పంధించి ఎటీయం ను వాడుకలోనికి తేవాలని ప్రజలు తెలుపుతున్నారు.

# అల్లాడుపల్లెలో ఘనంగా సామూహిక వరలక్ష్మి పూజలు





**చాపాడు, ఆగస్టు 16, ప్రభాతవార్త:**
ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అల్లాడుపల్లె శ్రీ వీరభద్ర స్వామి దేవస్థానం నందు శుక్రవారం వరలక్ష్మి వ్రతం సంధర్భంగా సామూహిక వరలక్ష్మి పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆలయ కార్య నిర్వహణ అధికారి శ్రీనివాసులు ఆధ్వర్యంలో అర్చకులు, భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామికి ప్రత్యేక పూజలు అలంకరణ నిర్వహించారు. మండలంలోని వివిధ గ్రామాల నుండి వచ్చిన మహిళలు సామూహిక వరలక్ష్మి వ్రత పూజలలో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు చిన్న స్వామి, నరేంద్ర శర్మ, గోవిందస్వామి, ఆలయ సిబ్బంది శ్వేతా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సమాజానికి మంచి చేయడానికి వచ్చిన వారికి సహకరించండి

**పెనగలూరు, ఆగష్టు16, ప్రభాతవవార్త :**



ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉపముఖ్యమంత్రి కొనిధల పవన్ కళ్యాణ్ సమాజానాకి మంచి జరిగేలా ప్రతి అంశం పై శ్రద్ధ చూపుతున్నారని, వారి భాటలోనే తాను అనేక సేవా కార్యక్రమాలు చేస్తుంటే ఓర్వలేని కొందరు వైసిపి నాయకులు తనను వైసిపి కోవర్ట్ అని ముద్ర వేశారన్నారు. గురువారం స్వాతంత్ర్య దినోత్సవం సందర్బంగా మండలంలోని వేణుగోపాల్ స్వామి మందిరం దగ్గర మినరల్ వాటర్ ప్లాంట్ ను ఆయన ప్రారంభించడం జరిగింది. ఈ సందర్బంగా ఆమన మాట్లాడుతూ సమాజానికి మంచి చేద్దామని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొనిదల పవన్ కళ్యాణ్ స్పూర్తితో తాను ముందుకు వచ్చానన్నారు. ప్రజలకు ఉపయోగపడే కార్యక్రమాలు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అధిదిలుగా మాజీ ఎమ్మెల్సీ బత్యాల చెంగల్ రాయుడు, రాష్ట్ర టిడిపి నాయకులు కస్తూరీ విశ్వనాధ నాయుడు, మండల అధ్యక్షుడు ఏంజర్ల నారాయణ రెడ్డి, టిడిపి నాయకులు షేక్ షమీర్ బాషా, తాటిబోయిన ధనయ్య, కోలా మురళి, కాకి శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సై శ్రీనివాసులును మర్యాదపూర్వకంగా కలిసిన నాయకులు

**సుండుపల్లె, ఆగష్టు 16, ప్రభాతవార్త:**



మండల నూతన ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన శ్రీనివాసులును మండల టీడీపీ మైనార్టీ నాయకులు పోలీసు స్టేషన్‌లో మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలబొకేతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మడితాడు టీడీపీ నాయకులు బాషా, నూరుల్లాఖాన్, మడితాడు టీడీపీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఇష్టకామేశ్వరి ఆలయంలో వరలక్ష్మీ వ్రత పూజలు

**సుండుపల్లె, ఆగష్టు 16, ప్రభాతవార్త:**



మండలంలోని సుండుపల్లె గ్రామం పెద్దపల్లి బలిజపల్లెలో వెలసిన శ్రీ ఇష్టకామేశ్వరి దిగువపల్లె సిద్దేశ్వర స్వామి కటాలమ్మ ఆలయంలో శ్రావణ మాసం 2వ శ్రావణ శుక్రవారం సందర్భంగా వరలక్ష్మీదేవి వ్రతం పూజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తిశ్రద్ధలతో ఉత్సవ విగ్రహాన్ని వివిధ రకాల పుష్పాలతో పట్టువస్త్రాలతో సర్వాంగ సుందరంగా అలంకరించి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అర్చకులు వరలక్ష్మీవ్రత విశిష్టతను వివరించారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో పసుపు, కుంకుమ, సూత్రం అందజేశారు.

## నొప్పి నుంచి విముక్తి

**కడప వైద్యవిభాగం, ఆగస్టు 15, ప్రభాతవార్త:**



కడపలోని విద్యాసాగర్ ఆసుపత్రిలో 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జెండా ఎగురవేసి ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. అనంతరం విద్యాసాగర్ ఆర్థరైటీస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫ్రీడమ్ ఫ్రమ్ పెయిన్ డిపెండెన్స్ టు ఇండిపెండెన్స్ అనే కార్యక్రమాన్ని కీలే కదలికకు కీలకం అనే నినాదంతో ముందుకెళ్లాలని ప్రముఖ కీలు మార్పిడి శస్త్ర చికిత్స నిపుణులు డా.సి.విద్యాసాగర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కీలు మార్పిడి ఆపరేషన్ తరువాత మునుపటి జీవితాన్ని తిరిగతి పొంది సాధారణ మోకాలు అనే భావనతో తమతమ వృత్తులను సాఫీ చేసుకోవచ్చని తెలిపారు. తమ ఆసుపత్రిలో లభించే అత్యాధునిక సేవలను వివరించారు. వంద మందికి పైగా క్లిష్టమైన కీలు మార్పిడి చేయించుకున్న వారున్నారని ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో షుగర్ వైద్యనిపుణులు డా.శ్రీలక్ష్మి, ప్రముఖ యోగా నిపుణులు డా.రంగనాథరెడ్డి, విద్యాసాగర్ ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే చర్యలు తప్పవు

**సుండుపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



ట్రాఫిక్ అంతరాయం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని సుండుపల్లె ఎస్సై ఎం.శ్రీనివాసులు హెచ్చరించారు. శుక్రవారం ఆయన మండల కేంద్రమైన సుండుపల్లెలో ప్రధాన రహదారితో పాటు పీలేరు రోడ్డులో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన వాహనదారులకు దుకాణాదారులకు పలు హెచ్చరికలు జారీ చేశారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా దుకాణాదారులు సహకరించాలన్నారు. అలాగే దుకాణాలకు సంబందించిన వస్తువులు కానీ, బోర్డులు కానీ రోడ్డులో అడ్డంగా పెట్టకుండా చూసుకోవాలన్నారు. కూరగాయల దుకాణాలు తోపుడు బండ్లను పలంగళ్లలో రోడ్డు పక్కన వాహనదారులకు, పాదాచారులకు ఇబ్బంది లేకుండా ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ట్రాఫిక్ నిబంధనలను పాటించకపోతే కఠిన చర్యలు తీసుకుంటామని కేసులు నమోదు చేస్తామని ఆయన హెచ్చరించారు. పోలీసులకు ప్రతి ఒక్కరూ సహకరించి ట్రాఫిక్ రహిత సుండుపల్లి మండల కేంద్రంగా తయారు చేసేందుకు సహకరించాలన్నారు.

## వీరబల్లి ఎస్ఐగా మోహన్ నాయక్



**వీరబల్లి, ఆగష్టు16, ప్రభాతవవార్త :**
వీరబల్లి మండల నూతన ఎస్ఐగా మోహన్ నాయక్ శుక్రవారం పదవీ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ఎవరైనా మండలంలో అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడినా కఠినమైన చర్యలు తప్పవన్నారు. జూదము, కోడిపందాలు వంటి ఆటలకు ఎవరైనా పాల్పడినా వారిపై కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరు పరచడం జరుగుతుందన్నారు. ముఖ్యంగా యువకులు మద్యం సేవించి రోడ్లపైన అల్లర్లకు పాల్పడితే కఠినమైన చర్యలు తప్పవన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించినా వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామన్నారు. ఇందులో రాజీ పడే సమస్యే లేదన్నారు. ముఖ్యంగా గ్రామ వీధుల్లో యువకులు త్రిబుల్ రైడింగ్ చేస్తూ అమిత మైన వేగంగా వాహనాన్ని నడిపితే అటువంటి వారు తప్పించుకోలేరన్నారు. వాహన చోదకులు తమ వద్ద వాహనానాకి సంబంధించిన రికార్డులను మరియు డ్రైవింగ్ లైసెన్సును కలగి ఉండాలని లేని ఎడల ఫైన్‌లు వేయడమే కాక వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. ప్రజలకు ఏమైనా సమస్యలు ఉంటే వెంటనే పోలీసు వారిని సంప్రదిస్తే వారికి తప్పకుండా న్యాయం చేస్తామన్నారు. న్యాయం దృష్టిలో అందరూ సమానమేనని తెలిపారు.

## నీలకంటేశ్వర ఆశ్రమంలో వరలక్ష్మి వ్రతం

**పోరుమామిళ్ల రూరల్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):**
మండలంలోని గొంటువారిపల్లె, వరికుంట్ల మధ్య వెలసిన శ్రీశ్రీ నీలకంటేశ్వర స్వామి ఆశ్రమం మరియు కాశిరెడ్డి నాయన నిత్యాన్నదాన సత్రం నందు వరలక్ష్మి వ్రతం నిర్వహించారు. ఇందులో భాగంగా సహస్ర కుంకుమార్చన, నవగ్రహ పూజ, గణపతిపూజ, తదితర పూజా కార్యక్రమాలు భారీ ఎత్తున నిర్వహించడం జరిగినది.

## పీహెచ్‌సీలో పలువురికి సేవా పురస్కారాలు




**చిట్వేలి, ఆగస్టు 16, ప్రభాతవార్త:**
చిట్వేలి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పలువురికి ఉత్తమ సేవా పురస్కారాలు లభించాయి. గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని ప్రభుత్వం ఉత్తమ సేవలను కనబరిచిన వారికి అందించే ఈ పురస్కారాలకు నలుగురు ఎంపికయ్యారు. వైద్యులు డా.అబ్దుల్ వకీల్ అన్సారీ, జిల్లా మెడికల్ అధికారి కొండయ్య జాయింట్ కలెక్టర్ అదితి సింగ్ నుంచి పురస్కారాలను అందుకున్నారు. ఉత్తమ ఉద్యోగి విభాగంలో హెల్త్ సూపర్‌వైజర్ ఇస్మాల్‌బాషా జేసీ నుంచి ఏఎన్ఎం ఫరీదా, హెల్త్ ఆఫీసర్ వియ కుమార్ జిల్లా ఆరోగ్యాధికారి కొండయ్య నుంచి ఈ పురస్కారాలను అందుకున్నారు. ఈ సందర్భంగా వారంతా ఆనందం వ్యక్తం చేశారు.

# అమ్మయ్యాక అందంగా ..



అమ్మతనం మనలో ఎన్నో మార్పులు తీసుకొస్తుంది. ఈ దశలో అటు శారీరకంగానే కాదు.. ఇటు సౌందర్య పరంగానూ పలు మార్పులు రావడం గమనించచ్చు. ముఖ్యంగా ముఖంపై మొటిమలు–మచ్చలు, చర్మంపై పిగ్మెంటేషన్–స్ట్రెచ్ మార్క్స్, విపరీతంగా జుట్టురాలిపోవడం.. ఇలా కొత్తగా తల్లైన వారు అందం పరంగా వివిధ రకాల సమస్యల్ని ఎదుర్కొంటుంటారు. బిడ్డ పుట్టాక తల్లుల శరీరంలో ఈస్ట్రోజెన్, ప్రొజెస్టరాన్. వంటి హార్మోన్ల స్థాయులు ఒక్కసారిగా పడిపోవడమే ఇందుకు కారణమంటున్నారు నిపుణులు. అలాగని ఈ సమస్యల్ని పరిష్కరించుకోలేమా అంటే.. అందుకు చిన్న చిన్న చిట్కాలను పాటించాలని సూచిస్తున్నారు. మరి, అవేంటో తెలుసుకుందాం..

**ఎలాంటి సమస్యలొస్తాయంటే..**

- గర్భిణిగా ఉన్న సమయంలో హార్మోన్ల స్థాయుల్లో పెరుగుదల కారణంగా జుట్టు రాలడం తగ్గిపోతుంది. అదే డెలివరీ తర్వాత హార్మోన్ల స్థాయులు తిరిగి సాధారణ స్థితికి చేరుకోవడం/తగ్గుదాల వల్ల జుట్టు రాలడం అధికమవుతుంది. అయితే ఇది తాత్కాలికమే అని మహా అయితే 6–12 నెలల పాటు ఈ సమస్య ఎక్కువగా ఉండచ్చంటున్నారు.
- ప్రసమం తర్వాత హార్మోన్లలో మార్పులు, ఒత్తిడి, అలసట.. వంటివన్నీ ముఖంపై మొటిమలు రావడానికి కారణమవుతాయి. ముఖ్యంగా ఈ దశలో ప్రొజెస్టరాన్ హార్మోన్ స్థాయుల్లో వచ్చే మార్పుల వల్ల సెబేషియస్ గ్రంథులు ఎక్కువ నూనెల్ని విడుదల చేస్తాయి. తద్వారా ముఖంపై మొటిమలు, వాటి తాలూకు మచ్చలు ఏర్పడుతుంటాయి.
- . ప్రసవం తర్వాత సౌందర్యపరంగా వచ్చే మరో సమస్య పిగ్మెంటేషన్/మెలస్మా. ఈ క్రమంలో చర్మంపై నల్లటి ప్యాచుల్లాంటి మచ్చలు ఏర్పడడం గమనించచ్చు.
- ఇక బిడ్డ పుట్టాక నిద్రలేమి, హార్మోన్ల స్థాయుల్లో మార్పులు, విపరీతమైన అలసట.. వంటివన్నీ కళ్లు ఉబ్బడం, కళ్లకింది నల్లటి వలయాలు ఏర్పడడం.. వంటి సమస్యలకు దారితీస్తాయి.



**.. ఈ చిట్కాలతో తిరిగి అందంగా...** ప్రసవానంతరం ఎదురయ్యే మొటిమల సమస్యను దూరం చేసుకోవలంటే రోజుకు రెడుసార్లు గాఢత తక్కువగా ఉండే క్లెన్సర్‌తో ముఖాన్ని శుభ్రం చేసుకోమంటున్నారు నిపుణులు. ఇక ఇలాంటి వారు ఉపయోగించే ఫేస్‌ప్యాక్స్‌లో కలబంద, యూకలిప్టస్ ఆయిల్. వంటి పదార్థాలను చేర్చుకుంటే ఫలితం ఉంటుంది. అంతేకాదు.. బయటికి వెళ్లేటప్పుడు మాయిశ్చరైజర్ రాసుకోవడం తప్పనిసరి. అది కూడా ఆయిల్ రహితమైనదై ఉండాలన్న విషయం గుర్తుపెట్టుకోండి.

- పిగెమంటేషన్ సమస్యను తొలగించుకోవడానికి ప్రస్తుతం మార్కెట్లో ప్రత్యేకమైన మాయిశ్చరైజర్స్ అందుబాటులో ఉన్నాయి. వాటిని నిపుణుల సలహా మేరకు వాడితే సరి. అలాగే పసుపు నిమ్మరసం, కలబంద గుజ్జు, బంగాళాదుపం, కమలాఫలం తొక్కలపొడి.. వంటివి మీరువాడే ఫేస్‌ప్యాక్స్‌లో చేర్చుకున్నా చక్కటి ఫలితం ఉంటుంది.
- ఇక కంటి అలసటను, కళ్ల కింద నల్లటి వలయాలను దూరం చేసుకోవడానికి సమయం దొరికినప్పుడల్లా విశ్రాంతి తీసుకోవడం ఒక్కటే మార్గం. ఈ క్రమంలో పాపాయి పడుకున్నప్పుడే మీరూ నిద్రకు ఉపక్రమించేలా చూసుకోండి. అలాగే నిపుణుల సలహా మేరకు ఐ క్రీమ్‌ని కూడా వాడచ్చు.
- క్రీమ్స్/ ఆయిల్స్‌తో పాటు చక్కటి పోషకాహారం, బ్రిస్క్, వాక్–యోగా వంటి తేలికపాటి వ్యాయామాలు. ఈ మార్క్స్‌ని తొలగించడంలో కొంతవరకు సహాయపడచ్చని చెబుతున్నారు.
- ఇక ఇంట్లో తయారుచేసుకున్న స్క్రబ్‌తో వారానికోసారి చర్మాన్ని మృదువుగా మర్దన చేసుకోవడం వల్ల కూడా ప్రసవానంతర సౌందర్యాన్ని తిరిగి పొందచ్చు. ఇలా చేయడం వల్ల పొలుసులుగా మారిన చర్మం మృదుత్వాన్ని సంతరించు కుంటుంది. మొటిమలు–మచ్చలు.. వంటి సమస్యలు కూడా తగ్గుముఖం పడతాయి.

## బద్వేలు పట్టణ నూతన అభివృద్ధి కమిటి ఎన్నిక

బద్వేలు అర్బన్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):

బద్వేలు పట్టణ నూతన అభివృద్ధి కమిటిని శుక్రవారం ఎనుకున్నారు. నానబాల వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో గానుగపెంట హనుమంతరావు అధ్యక్షతన సమావేశమై పట్టణంలోని నెలకొన్న మౌలిక సదుపాయాల గురించి చర్చించిన అనంతరం సభ్యులను ఏకగ్రీవంగా ఆమోదించి నూతన కమిటిని ఎన్నుకున్నారు. ఇందులో అధ్యక్షులుగా నానబాల వెంకటేశ్వర్లు, కార్యదర్శిగా గురుమూర్తి, గౌరవాధ్యక్షులుగా హనుమంతరావు, సలహాదారులుగా షేక్ మహబూబ్ సాహెబ్, అసోసియేట్ అధ్యక్షులుగా పెద్దిరెడ్డి సతీష్‌రెడ్డి, వర్కింగ్ అధ్యక్షులుగా కే.వి.సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా పి.శ్రీనివాసులరెడ్డి, అబ్దుల్ సత్తార్, సంయుక్త కార్యదర్శులుగా మూరెళ్ల శ్రీనివాసులు,యూత్ కన్వీనర్‌గా పి.వి.సుధాకర్, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా కె.సురేంద్ర, లీగల్ అడ్వైజర్‌గా మురళి, మీడియా ఇన్‌చార్జిగా వెంకటసుబ్బయ్య, కార్యవర్గ సభ్యులుగా బి.సి.బాలయ్య, కె.బి.రసూల్‌లను ఎన్నుకున్నారు. అనంతరం హనుమంతరావు మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మౌలిక సదుపాయలు అందించేందుకు కృషిచేయాలని, పట్టణంలో నెలకొన్న సన్న సమస్యల పరిష్కారానికి కృషిచేయాలన్నారు. అనంతరం సతీష్‌రెడ్డి మాట్లాడుతూ ముందుగా 10వేల చెట్లను నాటేందుకునా వంతు బాధ్యతగా కృషిచేస్తామన్నారు. అలాగే రోడ్లు, డ్రైనేజీ, పారిశుద్ధ్య సమస్యలను పరిష్కరించేందుకు పట్టణ అభివృద్ధి కమిటీ తీవ్రంగా కృషిచేస్తున్నదన్నారు. ఈ కార్యక్రమంలో చిన్న, రమణయ్య తదితరులు పాల్గొన్నారు.



## క్షయవ్యాధి రహిత సమాజం నిర్మిద్దాం

పీలేరు, ఆగస్టు 16(ప్రభాతవార్త):

క్షయవ్యాధి లేని సమాజం నిర్మిద్దాం వందశాతం పెద్దలకు బీసీజీ టీకా వేయిద్దాం, టీబీ పర్యవేక్షకులు నాగిరెడ్డి హెల్త్ సూపర్‌వైజర్ మురళి అన్నారు. జిల్లా అదనపు వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ శైలజ ఆదేశాల మేరకు వాల్మీకిపురం మండలంలోని నగిరిమడుగు పీహెచ్‌సీ పరిధిలోని వడ్డిపల్లె గ్రామంలోని క్షయ వ్యాధి మీద అవగాహన కల్పించడం జరిగింది. లక్షణాలు రెండు వారాల నుంచి దగ్గు, సాయంత్రం జ్వరం రావడం, దగ్గుతోపాటు రక్తపు మరకల గళ్ల పడడం, ఆకలి లేకపోవడం, బరువుతగ్గిపోవడం వంటి లక్షణాలు ఉన్నవారు వెంటనే ప్రభుత్వ ఆసుపత్రి నందు గళ్ల పరీక్ష, ఛాతి ఎక్స్ రే పరీక్షలు చేసుకుని టీబీ నిర్ధారణ చేసుకుని అవసరమైతే మందులు వాడాలని కోరారు. డీబీటీ ద్వారా రూ.500 ఇవ్వడం జరుగుతుంది. కావున ప్రజలు పై లక్షణాలు ఉన్న ఎవరైనా మన చుట్టుపక్క వారికి పరీక్షలు చేసుకుని టీబీ లేని సమాజాన్ని నిర్మించాలన్నారు. అలాగే పెద్దల బీసీజీ టీకా ప్రాముఖ్యతపై అవగాహన కల్పించి బీసీజీ టీకాలు వేయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి సోమ, గురువారాల్లో పెద్దలకు టీబీ జబ్బు రాకుండా బీసీజీ టీకాలు ఆరోగ్య కేంద్రాల్లో వేస్తారని తెలిపారు. సికిల్ సెల్ అనిమియా లక్షణాలు, నిర్ధారణ పరీక్షలు చికిత్స గురించి వివరించారు. ప్రతి సోమవారం, గురువారం టీకా వేయించవలసిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఎల్‌హెచ్‌పి మౌనిక, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.



## సర్పంచిగా బాధ్యతలు స్వీకరించిన హబీబ్‌బాష

పీలేరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:

స్థానిక గ్రామ పంచాయతీ సర్పంచిగా డాక్టర్ షేక్ హబీబ్‌బాష శుక్రవారం తిరిగి బాధ్యతలు స్వీకరించారు. 2021 ఏప్రిల్ 01న సర్పంచిగా బాధ్యతలు చేపట్టారు. తన వ్యక్తిగత అవసరాల నిమిత్తం 2023 అక్టోబరు 04 నుంచి 2024 ఆగస్టు 15 వరకు సెలవు పెట్టారు. దీంతో ఉప సర్పంచి షేక్. జీనత్‌షఫీ ఇన్‌చార్జి సర్పంచిగా బాధ్యతలు తీసుకున్నారు. సెలవులో ఉన్న హబీబ్‌బాష శుక్రవారం సర్పంచిగా మళ్లీ బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం సర్పంచి హబీబ్ బాష మీడియాతో మాట్లాడుతూ గత ప్రభుత్వ పథకాలను కూడా పాలకమండలి సహకారంతో అమలు పరుస్తూ పంచాయతీ అభివద్ధికి ప్రజల సంక్షేమానికి తన వంతు కషి అందిస్తానన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు శ్రీనాథరెడ్డి, విక్టరీ వెంకటరమణారెడ్డి, వెంకటరమణ, నాగభూషణం, మహబూబ్‌బాష, ఆబిద్, ఉదయ్‌కుమార్, తదితర సభ్యులతో పాటు వైకాపా మండల మాజీ అధ్యక్షులు నారే వెంకటరమణారెడ్డి, మైనార్టి నాయకులు జిలానీ సాహెబ్, ఆనంద్, తారాజాన్ తదితరులు పాల్గొన్నారు.

## 17న వైద్యసేవలు నిలిపివేత : ఐఎంఏ

పీలేరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:

కోల్‌కత్తాలో ఆర్.జీ.కర్ ప్రభుత్వ కళాశాల ఆసుపత్రిలో ఆగస్టు 09న రాత్రి డ్యూటీలో ఉన్న మహిళా వైద్యురాలిపై అమానుషంగా సామూహికంగా హత్య చేసిన కేసులో సత్వర న్యాయం డిమాండు చేస్తూ దానికి వ్యతిరేకంగా నిరసనలు తెలుపుతున్న ఆర్‌జీకర్ వైద్య కళాశాల ఆసుపత్రి విద్యార్థులు వైద్యులపై ఆగస్టు 14వ తేదీ రాత్రి రౌడీమూకల దాడులను నిరసిస్తూ జాతీయ ఐఎంఏ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఐఎంఏ శాఖలు 17వ తేదీన 24 గంటల పాటు వైద్యసేవలు నిలిపివేయాలని పిలుపునివ్వడం జరిగింది. అందులో భాగంగా పీలేరులో శనివారం ఉదయం నుంచి ఆదివారం ఉదయం వరకు పట్టణంలోని అన్ని ప్రయివేటు ఆసుపత్రులలో అత్యవసర సేవలు మినహాయించి ఓపీడీ సేవలు అత్యవసరం కాని శస్త్ర చికిత్సలు పూర్తిస్థాయిలో నిలిపివేయడం జరుగుతుందని ఐఎంఏ పీలేరు శాఖ ఓ ప్రకటనలో పేర్కొంది. ప్రత్యేక కోర్టు ఏర్పాటు చేసి సీబీఐ ఆధ్వర్యంలో త్వరితగతిన నేర పరిశోధన పూర్తిచేసి నేరానికి పాల్పడిన వారిపై కఠిన శిక్షలు పడేలా చూడాలని ఆసుపత్రులలో డ్యూటీలో ఉన్న వైద్యులకు వైద్య సిబ్బందికి తగిన రక్షణ కల్పించే వ్యవస్థను ఏర్పాటు చేయాలని ప్రత్యేక రక్షణ చట్టాలు కేంద్రస్థాయిలో తీసుకురావాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న వైద్య సిబ్బంది రక్షణ చట్టాన్ని సవరించి కఠినతరం చేయాలని డిమాండు చేస్తున్నామని ఐఎంఏ శాఖ అధ్యక్షులు డాక్టర్ చంద్రశేఖర్ కార్యదర్శి వై.పవన్‌కుమార్, కోశాధికారి ఈశ్వర సురేంద్రలు ఓ ప్రకటనలో తెలిపారు.

## భక్తిశ్రద్ధలతో నాగులచవితి

పీలేరు, ఆగస్టు 16 ప్రభాతవార్త:

శ్రావణ మాసంలో తొలి శుక్రవారం శ్రావణశుక్రవారం, వరలక్ష్మీవ్రతాన్ని పురస్కరించుకుని పట్టణంలోని మహిళలు భక్తిశ్రద్ధలతో పెద్ద ఎత్తున నాగులచవితిని నిర్వహించారు. కాశీ విశ్వేశ్వరస్వామి ఆలయం, తిరుపతి రోడ్డులోని పుట్టగడ్డ యల్లమంద క్రాస్‌లోని పుట్టకు ప్రత్యేక పూజలు చేసి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఆలయంలో అర్చకులు కుమారస్వామి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందజేశారు. అనంతరం భక్తులు నవగ్రహ ప్రదక్షణలు చేశారు.



## శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలకు పోలీసు అధికారుల అనుమతి

జమ్మలమడుగు, ఆగస్టు 16, ప్రభాతవార్త:

త్రైత సిద్ధాంతం - ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ వారి ఆధ్వర్యంలో శ్రీ కృష్ణాష్టమి వేడుక ఈనెల 26వ తేదీ జమ్మలమడుగు మునిరెడ్డి కాంప్లెక్స్‌లో జరుపుకొనేందుకు మరియు అదే రోజు పట్టణంలో ఊరేగింపు నిర్వహించేందుకు జమ్మలమడుగు డీఎస్పీ హుసేన్ పీరా కార్యాలయంలో కలిసి అనుమతి కోరాలని సూచించారు. ఈ మేరకు త్రైత సిదద్ధాంతం ప్రబోధ సేవా సమితి ఇందూ జ్ఞాన వేదిక జమ్మలమడుగు కమిటీ అధ్యక్షుడు రంగనాయకులు, సభ్యులు నరసింహ, వెంకటరెడ్డి, అక్షయ్‌కుమార్, మోక్షదంత తదితరులు డీఎస్పీకి అంతిమ దైవ గ్రంథంలో వజ్రవాక్యాలు అనే గ్రంథం ఇచ్చి అనుమతిని కోరారు.

## రిమ్స్ వద్ద కొనసాగుతున్న జూడాల ఆందోళనలు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 16, ప్రభాతవార్త:

కడప రిమ్స్‌లో విధులను బహిష్కరించిన జూడాలు ఆందోళన బాట పట్టారు. కలకత్తా ప్రభుత్వ ఆసుపత్రిలో రాత్రి డ్యూటీలో ఉన్న లేడా డాక్టర్‌ను అత్యాచారం చేసి హత్య చేసిన వారిని వెంటనే శిక్షించాలని డిమాండ్ చేశారు.



## ఫ్రైడే.. డ్రైడే

కడప వైద్యవిభాగం, ఆగస్టు 16, ప్రభాతవార్త:

మాసాపేటలో జరిగిన ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని డీఎంహెచ్‌వో డా.నాగరాజు శుక్రవారం తనిఖీ చేశారు. వారానికి ఒక సారి ఇళ్లలోని కుండలు, బానలు, తొట్లు శుభ్రం చేసుకోవాలని చెప్పారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో డా.పవన్, వెంకటరెడ్డి, అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్, నాగలక్ష్మిరెడ్డి, మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్, ఏఎన్ఎంలు, ఆశాలు పాల్గొన్నారు.



## చర్చీ ఆస్తులను పరిరక్షణకు సంపూర్ణ మద్దతు

కడప వైద్యవిభాగం, ఆగస్టు 16, ప్రభాతవార్త:

రాయలసీమ అధ్యక్ష, మండల సీఎస్ఐటీఏ ఆస్తుల పరిరక్షణకు తన సంపూర్ణ మద్దతు ఉంటుందని ఆస్తులు అమ్మడం, లీజుకు ఇవ్వడం లాంటి హక్కులు బిషప్ ఐజాక్ వరప్రసాద్‌కు ఏమాత్రం లేదని శాప్ మాజీ డైరెక్టర్ డేనియల్ ప్రదీప్‌కుమార్ అన్నారు. చర్చీ ఆస్తుల కోసం ఆయన్ను బిషప్‌గా నియమించారే తప్ప అమ్ముకోవడానికి కాదన్నారు. ఎస్సీలు స్పందించి సమస్యను పరిష్కరించాలని కోరారు. లేనిపక్షంలో విషయాన్ని సీఎం, డిప్యూటీ సీఎంల దృష్టికి తీసుకెళ్తానన్నారు. ప్రజా సంఘాల జేఏసీ నేతలు కారు ఆంజనేయులు, జేవీ రమణ, డా.అగస్టీన్‌లు మాట్లాడుతూ చర్చీల ఆస్తులు నిర్వీర్యం అవుతున్నాయని చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో అడ్వకేట్ అమీన్ పీరా, జేఏసీ నేతలు అవ్వారు మల్లికార్జున, ప్రతాప్‌రెడ్డి, కైపు రామాంజనేయులు, ప్రభాకర్, శ్రీకృష్ణదేవరాయలు, రమణ, కడప ప్రొద్దుటూరు, మైదుకూరు జమ్మలమడుగు ప్రాంతాల సీఎస్ఐ చర్చీ పాస్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## తాలుకా సిఐ కళావెంకటరమణ బాధ్యతలు స్వీకరణ

మదనపల్లెక్రైం, ఆగస్టు 16 ప్రభాతవార్త :

మదనపల్లె తాలుకా సిఐగా కళా వెంకటరమణ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ సిఐగా పనిచేస్తున్న శేఖర్ రాయచోటి బదిలీ కావటంతో ఆయన స్థానంలో తిరుపతి సిసిఎస్‌లో పనిచేస్తున్న కళావెంకటరమణను మదనపల్లె తాలుకాకు బదిలీ చేస్తూ కర్నూలు రేంజ్ డిఐజి కోయ ప్రవీణ్ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో కళా వెంకటరమణ బాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఎస్‌పి, మదనపల్లె డిఎస్‌పిల సూచనల మేరకు నేరాల నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామన్నారు. ఎవరైన శాంతిభద్రతలకు విఘాతం కల్గిస్తే కఠినచర్యలు తప్పవన్నారు.



## అమూల్ డైరీ మూసివేసే ఆలోచన విరమించుకోవాలి

- పాడి రైతుల ఆందోళనకు ఏఐటియూసి సంఘీభావం

- ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ

మదనపల్లె, ఆగస్టు 16 ప్రభాతవార్త :

రాయలసీమ జిల్లాలోని ప్రజలు ఎక్కువమంది పాడి పరిశ్రమ మీద ఆధారపడి జీవిస్తున్న పాడిరైతులకు ఎంతో ఉపయోకరమైన అమూల్‌డైరీని మూసివేసే ఆలోచనను రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ అమూల్ డైరి వద్ద శనివారం పాడిరైతుల నిర్వహించే ఆందోళనలకు తాము సంపూర్ణ మద్దతు తెలియజేస్తున్నామన్నారు. రైతులకు ఎక్కువ ధర ఇచ్చి పాలను కొంటున్న అమూల్‌డైరీని మూసివేయాలనే ఆలోచన దుర్మార్గం అన్నారు. ప్రైవేటు డైరీలు లీటర్ పాలను రూ.27ల నుంచి రూ.33లకు కొనుగోలు చేస్తుండగా అమూల్‌డైరీ పాడిరైతులకు లీటర్ రూ.37ల నుంచి రూ.43ల వరకూ ఇస్తోందన్నారు. అలాంటి డైరీమూతపడితే పాడిరైతులు తీవ్రంగా నష్టపోవటం జరుగుతుందన్నారు. ప్రభుత్వం అమూల్‌డైరీ మూసివేత నిర్ణయం తీసుకుంటే రైతులతో కలిసి తాము ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు.



## ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులుగా శ్రీనాథ్

మదనపల్లెక్రైం, ఆగస్టు 16 ప్రభాతవార్త :

ఏఐఎస్ఎఫ్ పట్టణ అధ్యక్షులుగా శ్రీనాథ్ ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షులు మాధవ్ తెలిపారు. శుక్రవారం ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు మాధవ్ ఆధ్వర్యంలో పట్టణ ఎన్నికలు నిర్వహించారు. కార్యదర్శిగా భానుప్రసాద్, ఉపాధ్యక్షులుగా నవీన్, సుమన్, షారూక్, సహాయ కార్యదర్శులుగా శ్రీకాంత్, మహేష్, భానుప్రకాష్, కోశాధికారిగా సుఫియాలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనాథ్ మాట్లాడుతూ ఏఐఎస్ఎఫ్‌ను బలోపేతం చేయటంతో పాటు, విద్యార్థులకు న్యాయమైన సమస్యల పరిష్కారంకు కృషి చేస్తామన్నారు. అనంతరం జిల్లా కమిటీకి మదనపల్లె నియోజకవర్గ సహాయకార్యదర్శి కమలాకర్, ఉపాధ్యక్షులు వినయ్‌లు సభ్యత్వం ద్వారా వచ్చిన రూ.15వేల నగదును అందజేశారు.



## మిట్స్‌అధ్వర్యంలో ఘనంగా వరలక్ష్మివ్రతం వేడుకలు



మదనపల్లె, ఆగస్టు 16 ప్రభాతవార్త :

మిట్స్ ఇంజనీరింగ్ కళాశాల అధ్వర్యంలో వరలక్ష్మివ్రతం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మదనపల్లె పట్టణం రెడ్డెప్పనాయుడు కాలనీలో మిట్స్‌కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ ఎన్. విజయభాస్కర్‌చౌదరి ఏర్పాటు చేసిన వరలక్ష్మివ్రతం వేడుకలకు ఎమ్మెల్యే షాజహాన్‌బాషాతో పాటు, పట్టణంలోని ప్రముఖులు, మహిళలు పెద్దఎత్తున్న పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ ఎన్. విజయభాస్కర్‌చౌదరి మాట్లాడుతూ శ్రావణ మాసంలో చాలమంది హిందువుల ఇళ్లన్నీ ఆలయాలుగా మారిపోతాయన్నారు. ముఖ్యంగా ఆ నెలలో వచ్చే రెండవ శుక్రవారం వరలక్ష్మి వ్రతంను అత్యంత్య వైభవంగా నిర్వహిస్తారన్నారు. అలాంటి పర్వదినంను ప్రతి ఏడాది తమ కళాశాల అధ్వర్యంలో పెద్దఎత్తున్న నిర్వహిస్తున్నామన్నారు. వరలక్ష్మి దేవి ప్రతి ఒక్కరికి అష్టైశ్వర్యాలు, భోగభాగ్యాలను, సకల శుభాలను, ఆయురారోగ్యాలను ప్రసాదించాలని తాము పూజచేయటం జరిగిందన్నారు. ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ ప్రజా సేవ చేయటంలో మిట్స్ కళాశాల ఎల్లప్పుడు ముందుంటుందన్నారు. కార్యక్రమంలో ద్వారకనాథ్‌రెడ్డి, చల్లపల్లి నరసింహారెడ్డి, విద్యాసాగర్, మార్పురీ సుధాకర్‌నాయుడు, మహిళా భక్తులు పాల్గొన్నారు.

## ఎఎస్ఐకి సేవారత్న ప్రధానం

మదనపల్లెక్రైం, ఆగస్టు 15 ప్రభాతవార్త :

స్వాతంత్ర్య దినోత్సవం పురష్కరించుకుని మదనపల్లె ట్రాఫిక్ ఔట్‌పోస్టులో పనిచేస్తున్న ఎఎస్ఐ చంద్రయ్యకు పోలీస్ సేవారత్న, రెడ్‌క్రాస్‌సొసైటీ కార్యదర్శి డిఆర్.జగదీష్‌కు ప్రశంసా పత్రాలను జిల్లా మంత్రి రాంప్రసాద్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. పోలీస్‌విధుల్లో 35 సంవత్సరాలకు పైగా సర్వీస్ పూర్తిచేసుకున్న చంద్రయ్య సేవలను గుర్తించి సేవారత్న అవార్డును అందజేశారు. అలాగే రెడ్‌క్రాస్ సొసైటీ కార్యదర్శిగా వుంటూ మదనపల్లె ఆసుపత్రికి రక్తనిధి కేంద్రం ఏర్పాటు చేయించిన డిఆర్.జగదీష్‌కు ప్రశంసాపత్రం అందజేశారు.



## వక్ఫ్‌బోర్డు అమెండ్మెంట్ చట్టంతో వక్ఫ్‌బోర్డు భూములకు నష్టం

- ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బిల్లును వ్యతిరేకించాలి

- మదనపల్లె వైకాపా ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ డిమాండ్



మదనపల్లె, ఆగస్టు 16 ప్రభాతవార్త :

వక్ఫ్‌బోర్డు అమెండ్మెంట్ బిల్లు -2024తో వక్ఫ్‌బోర్డు భూములు అన్యాక్రాంతమయ్యే ప్రమాదం వుందని మదనపల్లె వైకాపా ఇన్‌చార్జ్ నిస్సార్‌అహ్మద్ అన్నారు. ఈ బిల్లును రాష్ట్రముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యతిరేకించాలని ఆయన డిమాండ్ చేశారు. శుక్రవారం నిస్సార్‌అహ్మద్ విలేకర్లతో మాట్లాడుతూ వక్ఫ్‌బోర్డు భూములను అన్యాక్రాంతం చేయటం కోసం బిజెపి ప్రభుత్వం కుట్రపన్నుతోందని విమర్శించారు. వక్ఫ్‌భూములను దైవకార్యల కోసం వినియోగించటానికి దాతలు ఇచ్చినభూముల అన్నారు. అలాంటి భూములు ఇప్పటికే చాలవరకూ అన్యాక్రాంతం అయ్యాయని వాటిని అమెండ్మెంట్ ద్వారా వెనక్కి తీసుకోవటం మంచిదే అన్నారు. అయితే బిజెపి ప్రవేశపెడుతున్న బిల్లులో జిల్లా కలెక్టర్లకు సర్వాధికారాలు ఇవ్వటాన్ని తాము వ్యతిరేస్తున్నామన్నారు. ఈ బిల్లును తమ అధినేత జగన్‌మోహన్‌రెడ్డి పూర్తిగా వ్యతిరేస్తున్నట్లు ఇప్పటికే ప్రకటించటం జరిగిందన్నారు. అలాగే ఎన్‌డిఎ ప్రభుత్వంలో కీలకంగా వున్న తెలుగుదేశం, జనసేన పార్టీలు కూడా వ్యతిరేకించాలని డిమాండ్ చేశారు. మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ భాషా కూడా ఎన్నికల సమయంలో ముస్లింకు నష్టం కలిగించే ఏ పనినైన వ్యతిరేకిస్తామని హామీ ఇవ్వటం జరిగిందన్నారు. కనుక షాజహాన్‌భాషా ముఖ్యమంత్రితో మాట్లాడి తన హామీని నిలబెట్టుకోవాలని సూచించారు. బిల్లులో తమకు 40 అంశాలపై అభ్యంతరాలు వున్నాయన్నారు. వక్ఫ్‌అస్తులై వున్న వివాదాలను ప్రస్తులం ట్రిబ్యునల్, హైకోర్టు, సుప్రీంకోర్టులో పరిష్కరించుకుంటుండగా, కొత్త చట్టం అములు అయితే జిల్లా కలెక్టర్లు పరిష్కరించేలా చట్టం చేయటం తగదన్నారు. కలెక్టర్లు పరిష్కారం అంటే అధికారంలో వున్న పార్టీ నాయకులు చెప్పినట్లు చేసే ప్రమాదం వుందన్నారు. దీనివల్ల భూములు అన్యాక్రాంతం అయ్యే ప్రమాదం వుందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రఫీక్ అహ్మద్, సలీం, నూర్ మోదీన్, యాసీన్, హబీబ్ తదితరులు పాల్గొన్నారు.

## రూరల్ సీఐగా బాధ్యతలు చేపట్టిన బాలమద్దిలేటి

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 16, ప్రభాతవార్త:

ప్రొద్దుటూరు రూరల్ సీఐగా శుక్రవారం బి.బాలమద్దిలేటి బాధ్యతలు స్వీకరించారు. ఈయన కడప జిల్లా పులివెందుల రూరల్ సర్కిల్ నందు సీఐగా పనిచేసి బదిలీపై ప్రొద్దుటూరు రూరల్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు.

## గృహ ప్రవేశవేడుకల్లో పాల్గొన్న సుగవాసి ప్రసాద్‌బాబు

చిన్నమండెం, ఆగస్టు 16, ప్రభాతవార్త :

చిన్నమండెం మండలం దిగువగొట్టివీడు గ్రామం ఎగువబలిజపల్లెకు చెందిన కశెట్టి రామాంజులు నూతనంగా నిర్మించుకున్న గృహప్రవేశ వేడుల్లో రాష్ట్ర టిడిపి కార్యా నిర్వాహక కార్యదర్శి, టిటిడి పాలకమండలి మాజీ సభ్యులు సుగవాసి ప్రసాద్‌బాబు హాజరై శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు పాల్గొన్నారు.



## రేనాటి సూర్య చంద్రుల గడ్డపై నుంచే రెడ్ల ఐక్యతను చాటుదాం

ఖాజీపేట, ఆగస్టు 16, ప్రభాతవార్త:

భారతదేశంలోని రెడ్లను ఐక్యమత్యం చేసేందుకు కృషి చేస్తున్నామని పార్టీలకు అతీతంగా రెడ్డి జాతిని జాగృతం చేసేందుకు పనిచేస్తున్నామని, రేనాటి సూర్యచంద్రులు పుట్టిన గడ్డ నుంచే రెడ్ల ఐక్య వేదిక ఉమ్మడి వైయస్సార్ కడప జిల్లా కన్వీనర్ నారుపల్లె జగన్‌మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం ఖాజీపేటలో జగన్‌మోహన్ రెడ్డి మాట్లాడుతూ ఆళ్లగడ్డ నియోజకవర్గం మండల కేంద్రమైన ఉయ్యాలవాడ గ్రామంలో రేనాటి సూర్య చంద్రులైన ఉయ్యాలవాడ నరసింహారెడ్డి, అన్నదాన ప్రభువు అయిన బుడ్డా వెంగళరెడ్డి పురాతన ఇళ్లు, గ్రామము, ఊరి వాకిలి, కోటలను, అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక బృందం నాయకులు రాష్ట్ర కన్వీనర్ సురేంద్ర రెడ్డి, కో కన్వీనర్ వేమా భరత్ రెడ్డి, గుంటూరు జిల్లా కన్వీనర్ రామకృష్ణారెడ్డి, కర్నూలు జిల్లా కన్వీనర్ సుహాసిని రెడ్డి తదితరులు పరిశీలించారు. అందులో భాగంగా సెప్టెంబర్ 1వ తేది ఆదివారం నంద్యాల జిల్లా, ఆళ్లగడ్డ నియోజకవర్గం, ఉయ్యాలవాడలో అఖిల భారత రెడ్ల ఐక్య వేదిక విస్తృత స్థాయి సమావేశం నిర్వహించడం జరుగుతుందని, ఆ సమావేశానికి రాష్ట్రంలోని అన్ని రెడ్ల సంఘాల ప్రతినిధులు, రెడ్డి కుల బంధువులు అందరూ రాజకీయాలకు అతీతంగా ఈ సమావేశానికి తరలిరావాలని జగన్ మోహన్ రెడ్డి తెలిపారు. జిల్లాలోని అన్ని ప్రాంతాలకు వెళ్లి రెడ్ల సంఘాలను ఆహ్వానిస్తామన్నారు.



## వరలక్ష్మి మాతా పాహిమాం...పాహిమాం...

రాజంపేట అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త:

సిరులొలికించే మహాలక్ష్మి, వరలక్ష్మి వ్రతం వేడుకలు శుక్రవారం వైభవంగా జరిగాయి. తెలుగు లోగిళ్లలో ఇంటింటా వరలక్ష్మి తల్లికి భక్తి శ్రద్ధలతో పూజించి శక్తి మేర ప్రసాద వితరణ, వాయణాలు ఇచ్చారు. స్థానిక అమ్మవారి శాలలో వరలక్ష్మి వ్రతము వేడుకలను ఘనంగా నిర్వహించారు. సామూహికంగా వ్రతాన్ని ఆచరించడం జరిగింది. ఆకెపాడు వడ్డికాడిపల్లిలో మహాలక్ష్మి ఆలయంలో వరలక్ష్మి పూజలు, అభిషేకాలు ఘనంగా నిర్వహించారు. అనంతరం భక్తులకు ప్రసాద వితరణ చేశారు.



## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

రాజంపేట అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త:

33/11 కేవి లైన్లకు సమీపంలో ఉన్నటువంటి చెట్లు తొలగించే కార్యక్రమంతో పాటు సబ్ స్టేషన్‌లో మరమ్మత్తు పనులు చేపట్టనున్న కారణంగా శనివారం బ్రాహ్మణ పల్లె, యస్ఆర్ పాలెం, ఆకేపాడు, కట్ట కింద పల్లి, హెచ్.చెర్లోపల్లి, తాళ్లపాక, వత్తలూరు, కొండ్లోపల్లి, బావికాడపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాల్లో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు డీఈఈ సురేంద్రనాథ్ తెలిపారు. ఈ అంతరాయానికి వినియోగదారులు సహకరించాలని కోరారు.

## భక్తి శ్రద్ధలతో వరలక్ష్మి వ్రతం

ముద్దనూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:

ముద్దనూరు మండల పరిధిలోని వివిధ ప్రాంతాలలో ఉన్నటువంటి పలు దేవతామూర్తుల ఆలయాలలో మహిళలు వరలక్ష్మి వ్రతం సంధర్బంగా పూజా కార్యక్రమాలను చేపట్టారు. తొలిత గృహంలో దేవతామూర్తుల చిత్ర పటాలకు సాంప్రదాయ పద్ధతులను పాటించడం జరిగింది. శుక్రవారం ఉదయం నుంచి తమ గుమ్మం ఎదుట వివిధ రంగుల అలంకరణ రంగవల్లికలను ఏర్పాటుచేయడం జరిగింది. ముద్దనూరు టౌన్‌లో గల పాత వీధిలోని రామాలయం సమీపంలో మహిళలు గృహము నందు సాంప్రదాయ బద్ధంగా ప్రత్యేక అలంకరణ కార్యక్రమం చేపట్టినట్లు గ్రామస్థులు తెలిపారు. మండల వ్యాప్తంగా పలు గ్రామాలలో మహిళలు వాయినాలను ఇచ్చిపుచ్చుకోవడం జరిగిందని మహిళలు చెబుతున్నారు. మండల వ్యాప్తంగా పలు ప్రాంతాలలో ఉన్నటువంటి దేవతామూర్తులకు పూజా కార్యక్రమాలను చేపట్టుకున్నారు. అలాగే ఇంటి ఆవరణంలో పలు రకాల తీర్ధ ప్రసాదాలను తయారుచేసి పలువురికి అందజేయడం జరిగింది.



## రాజంపేట అర్బన్ సీఐగా యల్లంరాజు బాధ్యతలు

రాజంపేట అర్బన్, ఆగస్టు 16, ప్రభాతవార్త:

రాజంపేట అర్బన్ సర్కిల్ ఇన్స్‌స్పెక్టర్‌గా కే.ఎల్లంరాజు శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న సీఐ మద్దయ్య ఆచారిని చిత్తూరు డిసిఐబికి బదిలీ చేశారు. ఆయన స్థానంలో తాజాగా ఎల్లంరాజును ఇక్కడ నియమిస్తూ డీఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన బాధ్యతలు చేపట్టారు. ఇకపోతే రాజంపేట అర్బన్ స్టేషన్‌కు బదిలీ అయిన ఎస్ఐల పోస్టింగుల్లో మార్పులు జరిగాయి. నంద్యాల టూ టౌన్‌లో పనిచేస్తున్న జీ.నవీన్‌ను ఇక్కడకు ఎస్ఐగా బదిలీ చేశారు. ఈ బదిలీ ఉత్తర్వులు రద్దయ్యాయి. నవీన్‌ను రైల్వే కోడూరుకు బదిలీ చేశారు. రాయచోటిలో పనిచేస్తున్న ఎం.లోకేష్‌ను తాజాగా రాజంపేటకు బదిలీ చేశారు. నేడో రేపో ఆయన బాధ్యతలు స్వీకరించనున్నారు.

## నేడు వైద్యసేవలు బంద్‌కు ఐఎంఏ అసోసియేషన్ పిలుపు

కలికిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త:

కలకత్తాలో ఆర్‌జీకర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న మహిళా వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో, అలాగే ఆగస్టు 14న కేజీకర్ ఆసుపత్రి వైద్యులపై రౌడీ మూకలు దాడి చేసిన ఘటన సందర్భంగా ఈనెల 17వ తేదీ ఉదయం నుంచి ఆదివారం సాయంత్రం వరకు 24 గంటలు వైద్య సేవలు బంద్ చేయాలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునివ్వడం జరిగిందని ఐఎంఏ పీలేరు శాఖ అధ్యక్షులు చంద్రశేఖర్, కార్యదర్శి డా.వై.పవన్‌కుమార్, కోశాధికారి బి.ఈశ్వర్ సురేంద్రలు పేర్కొన్నారు. పీలేరులోని అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు అత్యవసర కేసులు మినహా మిగతా వైద్య సేవలన్నీ నిలిపివేయాలని వారు పేర్కొన్నారు. వైద్యురాలిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అదే విధంగా కేసు సీబీఐకి అప్పగించి నేర పరిశోధన పూర్తి చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. వైద్యసిబ్బందికి కేంద్రం రక్షణ చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## వైభవంగా అక్కగార్ల దేవతల విగ్రహ ప్రతిష్ట

కలికిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త:

మండలంలోని పత్తేగడ పంచాయతీ కొట్టాల గ్రామంలో గ్రామ పెద్దలు వాసనూరి చంద్రశేఖర్, ఆయన సతీమణి గీతారాణి, అదే విధంగా గ్రామ పెద్దలు వాసనూరి చల్లయ్య, ఆయన సతీమణి రేణుక దంపతుల ఆధ్వర్యంలో కొటాల గ్రామంలో అక్కగార్ల దేవత విగ్రహ ప్రతిష్ఠ శ్రావణ శుక్రవారం వైభవంగా జరిగింది. అక్కగార్ల దేవత విగ్రహాలను గ్రామంలో మంగళవాయిద్యాలతో, భక్తిశ్రద్ధలతో ఊరేగించి అనంతరం ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ చేశారు. అనంతరం ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అధిక సంఖ్యలో భక్తులు హాజరై అక్కగార్ల దేవతలకు పూజలు నిర్వహించి అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ధర్మకర్తలు వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు గంగాధర్, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

కలికిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త:

కలికిరి మండలంలో శుక్రవారం ఆలయాలలో భక్తి శ్రద్ధలతో మహిళలు జరుపుకున్నారు. శ్రావణ శుక్రవారం కావడంతో మండల కేంద్రంలోని శ్రీమల్లమ్మ దేవాలయంలో, కలికిరి-కలకడ మార్గంలోని అంకాలమ్మ ఆలయాన్ని ఆలయ ధర్మకర్తలు ప్రత్యేకంగా అలంకరించారు. అమ్మవారికి పట్టు వస్త్రాలతో ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శన ఏర్పాట్లు చేశారు. దీంతో మహిళలు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారికి పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ ధర్మకర్తలు తీర్థ ప్రసాదాలు అందించారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు.



## కలికిరి పంచాయతీ ఇన్‌ఛార్జి సర్పంచ్‌గా ఎల్లయ్యకు బాధ్యతలు

కలికిరి, ఆగస్టు 16, ప్రభాతవార్త:

కలికిరి మేజర్ పంచాయతీ ఇన్‌ఛార్జి సర్పంచ్‌గా ఎల్లయ్యను నియమిస్తూ ఏపీ పంచాయతీరాజ్‌శాఖ కమిషనర్ కృష్ణతేజ ఉత్తర్వులు జారీ చేసినట్లు కలికిరి మేజర్ పంచాయతీ ఈవో గురుమోహన్ తెలిపారు. కలికిరి మేజర్ పంచాయతీ సర్పంచ్‌గా ఉన్న రెడ్డివారి ప్రతాప్‌కుమార్‌రెడ్డి ఇటీవల మృతి చెందడంతో ఇన్‌ఛార్జి సర్పంచ్‌గా వార్డు మెంబర్ ఎల్లయ్యను నియమించాలని అధికారులు విన్నవించగా వార్డు మెంబర్ ఎల్లయ్యను ఇన్‌ఛార్జి సర్పంచ్‌గా నియమిస్తూ పంచాయతీరాజ్ కమిషనర్ కృష్ణతేజ ఉత్తర్వులిచ్చారు.

## 17వ తేదీ వైద్య సేవలు బంద్ : ఐఎంఏ

ప్రొద్దుటూరు క్రైం, ఆగస్టు 16, ప్రభాతవార్త:

కలకత్తాలో ఆర్‌జీకర్ ప్రభుత్వ ఆసుపత్రిలో డ్యూటీలో ఉన్న మహిళా వైద్యురాలిపై అత్యాచారం చేసి హత్య చేసిన కేసులో, అలాగే ఆగస్టు 14న కేజీకర్ ఆసుపత్రి వైద్యులపై రౌడీ మూకలు దాడి చేసిన ఘటన సందర్భంగా ఈనెల 17వ తేదీ ఉదయం నుంచి ఆదివారం సాయంత్రం వరకు 24 గంటలు వైద్య సేవలు బంద్ చేయాలి ఇండియన్ మెడికల్ అసోసియేషన్ పిలుపునివ్వడం జరిగిందని ఐఎంఏ ప్రొద్దుటూరు శాఖ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని ప్రభుత్వ, ప్రైవేటు ఆసుపత్రులు అత్యవసర కేసులు మినహా మిగతా వైద్య సేవలన్నీ నిలిపివేయాలన్నారు. వైద్యురాలిపై దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అదే విధంగా కేసు సీబీఐకి అప్పగించి నేర పరిశోధన పూర్తి చేసి నిందితులను కఠినంగా శిక్షించాలన్నారు. వైద్యసిబ్బందికి కేంద్రం రక్షణ చట్టం చేయాలని వారు డిమాండ్ చేశారు.

## ఎన్నారై దంపతుల దాతృత్వం ఆదర్శనీయం సాయి లోకేష్

**తంబళ్లపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



అమెరికాలో ఆర్థికంగా స్థిరపడి తాము జన్మించిన జన్మభూమిలోని విద్యార్థులకు ప్రతి ఏటా స్కాలర్షిప్‌ల రూపంలో దాతృత్వం ప్రకటిస్తున్న నాగభూషణం, పద్మ దంపతులు అందరికీ ఆదర్శనీయమని అన్నమయ్య జిల్లా బీజేపీ అధ్యక్షులు సాయి లోకేష్‌కుమార్ కొనియాడారు. తంబళ్లపల్లె హైస్కూల్లో ప్రతి ఏటా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు తంబళ్లపల్లెకు చెందిన దివంగత కరణం పి.చెంగల్‌రావు, ఆది లక్ష్మమ్మ దంపతుల స్మారకార్థం ఆయన కుమారుడు నాగభూషణరావు, పద్మదంపతులు స్కాలర్షిప్‌లు పంపిణీ చేయడం పరిపాటి. శుక్రవారం ఉత్తమ ప్రతిభ కనబరిచిన 30 మంది విద్యార్థులకు రూ.2వేలు చొప్పున స్కాలర్షిప్‌లు పాఠశాల కమిటీ ఛైర్మన్ శివకుమార్, ఎన్నారై దపంతుల ప్రతినిధి రామిగానిపల్లి శంకర్‌రెడ్డి, హెడ్మాస్టర్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మగ్గాలు లక్ష్మయ్య, మండల బీజేపీ అధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, పాఠశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## డెంగీ నివారణ చర్యలు ముమ్మరం

**తంబళ్లపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త:**

తంబళ్లపల్లె మండలంలో డెంగీ జ్వరాలు ప్రబలి ముగ్గురు బాలికలు ఆసుపత్రి పాలుకావడంపై తీవ్రంగా స్పందించిన డీఎంఅండ్‌హెచ్‌వో కొం డయ్య మండలంలోని డెంగీ నివా రణ చర్యలు ముమ్మరం చేయాలని ఆదేశాలు జారీ చేశారు. శుక్రవారం ఆయన కోసువారిపల్లి పీహెచ్‌సీతో పాటు తంబళ్లపల్లె సీహెచ్‌సీని సందర్శించి డెంగీ వ్యాధి ప్రబలడానికి గల కారణాలను మెడికల్ ఆఫీసర్ వెంకటరామయ్య, కోసువారిపల్లె డా.మునికుమార్‌లను అడిగి తెలుసుకున్నారు. మండలంలో ఈమధ్య డెంగీ నివారణపై చేపట్టిన పారిశుద్ధ్యం, నివారణ చర్యలను డీఎంఅండ్‌హెచ్‌వోకు వివరించారు. ప్రజలకు వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల శుభ్రత తదితరవాటిపై సూచనలు, సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాసులు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## పొలతలలో వైభవంగా వరలక్ష్మీ వ్రతం

**పెండ్లిమర్రి, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



పెండ్లిమర్రి పొలతల మల్లేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం వరలక్ష్మీ వ్రతం మహిళా భక్తులు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. స్వామి భక్తితో పూజలు చేశారు. అలాగే మల్లేశ్వర స్వామి అక్కదేవతలు బండన్న, పుట్టాంజనేయస్వామి, కాసినాయన భక్తులు పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## ప్రతి పాఠశాలకు క్రీడా పరికరాలు అందివ్వాలని మంత్రికి విజ్ఞప్తి

**కడప కార్పొరేషన్, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని స్కూలు అసిస్టెంట్ ఫిజికల్ ఎడ్యుకేషన్ అసోసియేషన్ కడప జిల్లా అధ్యక్షుడు శివశంకర్‌రెడ్డి, అనంతపురం జిల్లా సంఘ బాధ్యులు నరసింహారెడ్డి, అన్నమయ్య జిల్లా వ్యాయామ ఉపాధ్యాయుడు సుబ్రమణ్యంలు కలిశారు. శుక్రవారం కడప ఆర్టీసీ గెస్ట్‌హౌస్‌లో క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డిని కలిశారు. స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ తరుపున రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు మరియు ఎయిడెడ్ ఉన్నత పాఠశాలలకు క్రీడా పరికరాలను ప్రతి పాఠశాలకు అందివ్వాలని మంత్రిని కోరారు.

## ఆటో డ్రైవర్లందరికీ లైసెన్స్ కలిగి ఉండాలి

**గాలివీడు, ఆగస్టు 16(ప్రభాతవార్త):**



ఆటోలు నడుపుతున్న ప్రతి ఒక్క డ్రైవర్‌కు తప్పకుండా లైసెన్సు కలిగి ఉండాలని ఎస్ఐ రామకృష్ణ పేర్కొన్నారు. ఆయన శుక్రవారం పోలీస్‌స్టేషన్ ఆవరణంలో ఆటోడ్రైవర్లకు ప్రమాదాల నివారణపై అవగాహన కలిగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటోడ్రైవర్లు ఆటోలను అతివేగంగా వాహనాలను నడపరాదని, ప్రతి ఒక్కరూ యూనిఫామ్ ధరించాలని పేర్కొన్నారు. మీ ఆటోలలో అనుమా నమైన వ్యక్తులు ఎక్కినప్పుడు వెంటనే పోలీసు వారికి తెలియజేయాలని సూచించారు. ప్రతి ఆటోకు ఇన్సూ రెన్స్ కలిగి ఉండాలని ఆటోలకు శక్తికి మించి ఓవర్‌లోడ్‌తో వెళ్లకూడదని హెచ్చరించారు. ఆటోలలో స్పీకర్లు, డ్రైవర్ సీటు పక్కన సీట్లు పెట్టుకోకూడదని తెలిపారు. మద్యం సేవించి ఆటోలు నడపరాదని పేర్కొన్నారు. ఈ నిబంధనలను ఎవరైనా అతిక్రమిస్తే కఠినచర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## విద్యార్థుల ప్రతిభ



**వేంపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త ః**

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా వేంపల్లె ఎంపీడీవో కార్యాలయ ఆవరణలో నిర్వహించిన డాజ్లింగ్ కాస్ట్యూమ్స్ పోటీల్లో పలు పాఠశాలల కు చెందిన విద్యార్థులు ప్రతిభ చూపినట్లు ఎంపీడీవో దివిజ సంపతి తెలిపారు. శ్లోకా పాఠశాలకు చెందిన రుజ్విత్, శివసాయిప్రియ, ప్రణతి, మణికంఠ, భవ్యేష్, తయోగ్న, రాజ వర్ధన్, యోగశ్రీ, పాల్, మునిప్రణీత్ లు ప్రతిభ చూపినట్లు పాఠశాల ప్రిన్సిపల్ రమేష్ తెలిపారు.స్వామి వివేకానంద ఉన్నత పాఠశాలకు చెందిన జాహ్నవిగంగ, తనుశ్రీ గంగ, ఒ.ప్రనూషలు ప్రతిభ చూపినట్లు కరస్పాండెంట్ రామాంజనేయరెడ్డి తెలిపారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంపీడీవో చేతుల మీదుగా బహుమతులు ప్రదానం చేశారు.

## దివ్యాంగులు అన్ని రంగాల్లో రాణించాలి

**పులివెందుల రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త ః**



దివ్యాంగులు మానసిక ధైర్యంతో అన్నిరంగాల్లో రాణించాలని ఎస్పై అనీల్‌కుమార్ అన్నారు. పోలీసు స్టేషన్‌లో ఉన్న ఆయనను శుక్రవారం పలువురు దివ్యాంగులు కలిసి శాలు వాలతో ఘనంగా సత్కరించారు. రెం డోసారి పులివెందుల ఎస్పైగా బాధ్యతలు చేపట్టినందున శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వికలాం గుల నెట్‌వర్క్ రాష్ట్ర అధ్యక్షుడు ఇ. రఘునాథరెడ్డి, పట్టణ కార్యదర్శి శీలం సునీల్, కార్యవర్గ సభ్యులు బాబు, రాజు, తదితరులు పాల్గొన్నారు.

## మువ్వన్నెల జెండా ఎగురవేసిన మాజీ సైనికులు

**కడప, ఆగస్టు 16, ప్రభాతవార్త :**



జిల్లా సైనిక సంక్షేమ భవనం నందు మాజీ సైనికులు స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా మువ్వన్నెల జెండాను ఎగురవేశారు. ఈ సందర్భంగా వారు గౌరవ జెండా వందనములు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సైనిక సంక్షేమ అధికారి రఘురామయ్య, మాజీ సైనికులు, హౌస్‌బిల్డింగ్ సొసైటి పెన్షనర్స్ అసోసియేషన్ సభ్యులు జడ్ ఫిలిప్, అధ్యక్షుడు ఓబులేసు, ఐజయ్య, మోహనరంగ, కెప్టెన్ శేఖర్, సంక్షేమ కార్యాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## వడ్డెరలకు ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటుంది

**– మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి**

**రాయచోటి, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



రాష్ట్ర ప్రభుత్వం వడ్డెర కులస్థులకు అన్ని విధాలా అండగా ఉంటూ వారి అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం రాయచోటి పట్టణంలోని అజయ్ ఫంక్షన్ హాలులో వడ్డెర విద్యావంతుల చైతన్య సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. వడ్డెరలకు గతంలో ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చేందుకు తన వంతు కృషి చేయడం జరుగుతుందన్నారు. రాబోయే రోజుల్లో మనమందరం సమన్వయంతో పార్టీ బలోపేతానికి సహకరించాలన్నారు. ఈ సందర్భంగా వడ్డెర కుల సంఘ పెద్దలు మంత్రిని గజమాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జిల్లాలోని వడ్డెర సంఘం నాయకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో వరలక్ష్మీ వ్రతం

**– ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంటున్న ఆలయాలు – అధిక సంఖ్యలో పాల్గొన్న మహిళలు**

**గాలివీడు, ఆగస్టు 16(ప్రభాతవార్త):**



శ్రావణమాసంలో వచ్చే శుక్రవారాలకు ఎంతో విశిష్టత ఉండటంతో హిందూ సాంప్రదాయం ప్రకారం మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. అందులో భాగంగా శుక్రవారం స్థానిక బ్రాహ్మణవీధి శ్రీ వేంకటేశ్వరస్వామి ఆలయంలో వరలక్ష్మీ వ్రతాలు ఘనంగా నిర్వహించారు. మహిళలు సామూహికంగా వ్రతక్రతువులో పాల్గొని అమ్మవారికి పంచామృతాభిషేకాలు, సహస్రనామార్చనలు, కుంకుమ పూజలు నిర్వహించారు. అమ్మవారు లక్ష్మీదేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు పసుపు, కుంకుమ, గాజులు, రవికలతో ప్రత్యేక పూజలు చేశారు. వ్రత క్రతువును అర్చకులు ఆనంద్‌ఆచార్యులు నిర్వహించారు. దీంతో ఆ ప్రాంతమంతా విశేషశోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమాన్ని ఆలయ కమిటీ సభ్యులు పర్యవేక్షించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## కన్యకామాతకు గాజులతో అలంకరణ

**పులివెందుల రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త ః**



పులివెందులలోని అమ్మవారిశాలలో వెలసిన శ్రీవాసవి కన్యకాపరమేశ్వరి దేవి మూలవిరాట్‌ను గాజులతో అలంకరించి భక్తాదులకు దర్శింపచేశారు. శ్రావణమాసం శుక్రవారం సందర్భంగా ఉదయం నుండి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఆర్యవైశ్య మహిళా మండలి అధ్యక్షురాలు పబ్బుతి మాధవీలత ఆధ్వర్యంలో మహిళలు కుంకుమార్చన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.

## భక్తి శ్రద్ధలతో శ్రీచక్ర పునఃప్రతిష్ఠా సంప్రోక్షణ

**పులివెందుల, ఆగస్టు 16, ప్రభాతవార్త ః**



పులివెందులలోని చెన్నారెడ్డి కాలనీలో వెలసిన శ్రీచక్రసహిత శ్రీమహాలక్ష్మి ఆలయంలో శ్రీచక్ర పునఃప్రతిష్ఠా సంప్రోక్షణ వేడుకలు శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటి ఛైర్మన్ తూగుట్ల రామచంద్రారెడ్డి, కమిటి సభ్యుల ఆధ్వర్యంలో ఉదయం నుండి ఆలయంలో మహాసంప్రోక్షణ, శ్రీచక్రప్రతిష్ఠ, మహాపూర్ణాహుతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సామూహిక వరలక్ష్మీదేవి వ్రతం ఆచరించారు. మధ్యాహ్నం నిర్వహించిన అన్నదాన కార్యక్రమంలో వేలాది మంది భక్తులు పాల్గొన్నారు. పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి), ఏపీసీసీ మీడియా ఛైర్మన్ డాక్టర్ ఎన్.తులసిరెడ్డి, తదితరులు మహాలక్ష్మిని దర్శించుకున్నారు. ఆలయం నుండి పట్టణ పురవీధుల్లో అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని గ్రామోత్సవం చేశారు. తొండూరు మండలం సైదాపురానికి చెందిన కళాకారులు సిద్ధి వినాయక మ్యూజికల్ (డి.జె.), విజయవాడకు చెందిన కిట్టు ఈవెంట్స్ ఆధ్వర్యంలో కోలాట ప్రదర్శన కన్నుల పండుగలా సాగింది.

## పులివెందుల ప్రజలకు అందుబాటులో ఉంటా



**పులివెందుల రూరల్, ఆగస్టు 16, ప్రభాతవార్త ః**

పులివెందుల ప్రజలకు అందుబాటులో ఉండి సమస్యల పరిష్కారానికి తన వంతు కృషిచేస్తానని పులివెందుల నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథరెడ్డి (బీటెక్ రవి) అన్నారు. పులివెందులలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శుక్రవారం ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. అక్కడకు వచ్చి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని సంబంధిత అదికారులతో ఫోన్‌లో మాట్లాడి త్వరితగతిన పరిష్కరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు పాల్గొన్నారు.

## ఎగ్జిబిషన్ ప్రారంభించిన టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి రవితేజరెడ్డి

**వేంపల్లె, ఆగస్టు 16, ప్రభాతవార్త ః**

వేంపల్లెలోని పులివెందుల రోడ్డులో నూతనంగా ఏర్పాటు చేసిన కెజిఎన్ ఎగ్జిబిషన్‌ను టీడీపీ రాష్ట్ర కార్యనిర్వహణ కార్యదర్శి అజ్జుగుట్టు రవితేజరెడ్డి శుక్రవారం సాయంత్రం ప్రారంభించారు. మండల టీడీపీ కన్వీనరు మునిరెడ్డి ఆధ్వర్యంలో ఆయన ఎగ్జిబిషన్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎగ్జిబిషన్ యజమాని చాంద్‌బాషాకు వారు పలు సలహాలు, సూచనలు ఇచ్చారు. సమయపాలన పాటిస్తూ ఎగ్జిబిషన్‌కు వచ్చే సందర్శకులకు మంచి సేవలు అందించాలని సూచించారు. ఎగ్జిబిషన్ యజమాని చాంద్‌బాషా మాట్లాడుతూ చిన్నపిల్లల నుండి పెద్దల వరకు ఆహ్లాదాన్ని ఇచ్చే రంగుల రాట్నం, రైలు, కొలంబస్, తదితర వాటిని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు ఫయాజ్, మహమ్మద్, మస్తాన్, భాస్కర్, వేమకుమార్, ఆదినారాయణ, హుసేన్‌పీరా, బాలకృష్ణ, జబీబుల్లా, సూరి, తదితరులు పాల్గొన్నారు.

## బద్వేలు పట్టణంలో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించాలి

**అర్బన్‌సీఐ రాజగోపాల్‌ను కలిసిన పలువురు నాయకులు**

**బద్వేలు అర్బన్, ఆగస్టు 16 (ప్రభాతవార్త):**



బద్వేలు పట్టణంలో ప్రజలకు మెరుగైన పోలీసు సేవలందించాలని అర్బన్‌సీఐ రాజగోపాల్‌ను శుక్రవా రం స్థానిక అర్బన్ స్టేషన్ పరిధిలో పలువురు మర్యాదపూర్వకంగా కలిసి శాలువా, పూలమాలలతో సత్కరించారు. అనంతరం పలువురు బీజేపీ నాయకులు మాట్లాడుతూ బద్వేలు పట్టణంలో పెరుగుతున్న అనుకూలంగా వాహనాలు రద్దీ ఎక్కువైందని పట్టణంలో ట్రాఫిక్ సమస్య లేకుండా చూడాలని పలు రకాల సమస్యలను సీఐ దృష్టికి తీసుకెళ్లారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు కొలిశెట్టి రమణయ్య, బీజేవైఎం స్టేట్ ఎగ్జిక్యూటివ్ మెంబర్ కొలిశెట్టి పవన్, తెలుగు యువత నాయకులు కొంకుల రవి, వీఎం ఏలోఫర్ సిద్ధు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## గృహ ప్రవేశ కార్యక్రమంలో మంత్రి మండిపల్లి

**రాయచోటి, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



రాయచోటి పట్టణంలోని రాజీవ్ స్వగృహ నందు టీచర్ వేణుమాధవ్‌రాజు నూతనంగా నిర్మించిన గృహ ప్రవేశ కార్యక్రమానికి రాష్ట్ర రవాణా, యువజన క్రీడా శాఖామంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి హాజరయ్యా ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ఎన్నో సంవత్స రాలుగా వేణుమాధవ్‌రాజుతో తనకు పరిచయ ముందని నేడు ఆయన నూతన గృహాన్ని నిర్మించి ఆహ్వానించడం చాలా సంతోషంగా ఉందన్నారు. వేణుమా ధవ్‌రాజు మరింత పైస్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

## 24మద్యం బాటిల్లు స్వాధీనం

**దువ్వూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



మండల పరిధిలోని చిన్న సింగనపల్లె గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్న బాల వీరారెడ్డి అనే వ్యక్తిని అదుపులోకి తీసుకొని అతని వద్ద నుంచి 24మద్యం సీసాలను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ వినోద్‌కుమార్ తెలిపారు. ముందుగా రాబడిన సమాచారం మేరకు ఎటువంటి అనుమతులు లేకుండా పొలాల వద్ద మద్యం సీసాలు ఉంచుకొని విక్రయిస్తుండగా దాడులు నిర్వహించామన్నారు. ఈ దాడుల్లో అతని వద్ద నుంచి 24మద్యం సీసాలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. ఇతనిని మైదుకూరు కోర్టులో హాజరుపరుస్తామన్నారు.

## వైభవంగా వరలక్ష్మి వ్రతం

**దువ్వూరు, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



దువ్వూరుకు సమీపంలోని పాత దువ్వూరులో వెలిసి ఉన్న శ్రీ కోదండరామ స్వామి దేవాలయం నందు శుక్రవారం వైభవంగా వరలక్ష్మి వ్రత వేడుకలను వైభవంగా నిర్వహించారు. ఈ సంధర్భంగా ఆలయ అర్చకులు నరసింహయ్య మహిళలచే వరలక్ష్మి పూజలను నిర్వహించారు. వరలక్ష్మి వ్రతం విశిష్టత గురించి వివరించారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## వైభవంగా వరలక్ష్మీ వ్రతం పూజలు

**చిట్వేలి, ఆగస్టు 16, ప్రభాతవార్త:**



మండల వ్యాప్తంగా వరలక్ష్మీ వ్రత పూజలను శుక్రవారం మహిళలు వైభవంగా నిర్వహించారు. ప్రతి ఇంట అమ్మవారి ప్రతిమకు నూతన వస్త్రాలను, ఆభరణాలను అలంకరించి పిండి వంట నైవేద్యాలను సమర్పించి ప్రత్యేక పూజలు చేశారు. కాగా పాత చిట్వేలిలోని శ్రీభద్రకాళి సమేత వీరభద్ర ఆలయంలో అమ్మవారు లక్ష్మీదేవి రూపంలో భక్తులను కటాక్షించారు. అర్చకులు మృత్యుంజయ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. శ్రీ శ్యామలాంబ సమేత సోమేశ్వర స్వామి ఆలయంలో అమ్మవారిని వివిధ పూలతో అర్చకులు సురేంద్ర, నాగపవన్‌లు అలంకరించారు. పెద్దఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఆలయ పెద్దలు భక్తులకు తీర్థ ప్రసాదాలను పంచిపెట్టారు.

